ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 16-05- 2025 సంపుటి: 16 , సంచిక: 46, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## పర్యావరణానికి జరిగిన నష్టాన్ని

# పూడ్చాల్సిందే..

న్యూఢిల్లీ, మే 15 : "వీకెండ్ చూసి (వారాంతంలో) చెట్లు నరకడంలో ఆంతర్యమేంటి? డజను బుల్డోజర్లతో 1000 చెట్లను నరికేశారు. దీనిని ముందస్తు ప్రణాళికతోనే చేసినట్లు ప్రాథమికంగా కనిపిస్తోంది. అక్కడ చెట్ల నరికివేతకు పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అధికారుల చర్యలను సమర్థించాలని చూడొద్దు" అంటూ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వంపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. హైదరాబాద్ యూనివర్సిటీ పరిసరాల్లో అడవిని పునరుద్ధరిస్తారో లేదో చెప్పాలని నిలదీసింది. లేకపోతే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సహా బాధ్యులైన అధికారులందరూ అక్కడే తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళతారని పునరుద్ఘాటించింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో రాష్ట్ర ప్రభుత్వం చెట్లు కొట్టేసిన అంశాన్ని ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించిన విషయం తెలిసిందే. దీనిని భారత ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలో జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహలతో కూడిన ధర్మాసనం గురువారం మరోసారి విచారించింది. తొలుత.. తెలంగాణ ప్రభుత్వం తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. సుప్రీంకోర్టు గత ఆదేశాలను అనుసరించి కంచె గచ్చిబౌలిలో

తరువాయి 2వ పేజీలో...

### కంచ గచ్చిబౌలి భూముల కేసులో మరోసారి

## సుప్రీంకోర్టు ఆగ్రహం



- అడవిని ఎలా పునరుద్ధరిస్తారో చెప్పండి
- లేకపోతే, సీఎస్ సహా అధికార్లంతా జైలుకే
- ఆ భూముల్లో అటవీ పునరుద్ధరణ చర్యలు చేపట్టాం: ప్రభుత్వ న్యాయవాది సింఘ్వీ
- తదుపరి విచారణ జూలై 23కు వాయిదా



### ఆలయ అభివృద్ధికి

## రూ.200 కోట్లు

హైదరాబాద్, మే 15 (ప్రజాకలం ప్రతినిధి) : దక్షిణ కాశీగా పేరొందిన కాళేశ్వరం అభివృద్ధికి ఎంత ఖర్చయినా నిధులు మంజూరు చేస్తామని, వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణీ సంగమం వద్ద గురువారం ప్రారంభమైన సరస్వతీ నదీ పుష్కరాలకు సీఎం హాజరయ్యారు. పుష్కర స్నానమాచరించి, ముక్తీశ్వరస్వామికి అభిషేకం చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ కాళేశ్వరం అభివృద్ధికి వెంటనే మాస్టర్ ప్లాన్ తయారుచేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...


- గోదావరి పుష్కరాల్లో శాశ్వత పనులు
- సరస్వతీ పుష్కరాల్లో సీఎం రేవంత్
- పుష్కర స్నానమాచరించి ముక్తీశ్వరుడికి పూజలు
- వైభవంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

### రామప్ప ఘటనపై

## సర్కారు సీరియస్

- సుందరీమణుల కాళ్లు తుడిచారా.. నీళ్లు ఇచ్చారా?
- వేయి స్తంభాల గుడిలో ఏర్పాట్లపైనా ఆరా

2లో





2లో

## మెట్రో చార్జీలు పెంపు

- కనిష్ఠంగా రూ.2, గరిష్ఠంగా రూ.16 వరకు
- కొత్త ధరలు 17 నుంచి అమలులోకి
- మెట్రోరైలు చార్జీలను పెంచడం ఇదే తొలిసారి
- ఎఫ్ఎఫ్‌సీ సిఫారసుల ప్రకారమే..: ఎల్ అండ్ టీ

### ఫైళ్ల ఆమోదానికి మంత్రులు

## డబ్బులు తీసుకుంటారు

**అది సాధారణంగా జరిగే పనే - నాకు మాత్రం నయాపైసా వద్దు..**

**కాలేజీకి భవనం కట్టాలని కోరా - అరబిందో ఫార్మా రూ.4.5 కోట్లతో కట్టేందుకు ఒప్పుకొంది**

**మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు - కాంగ్రెస్‌లో చర్చనీయాంశం**

హైదరాబాద్, మే 15 (ప్రజాకలం ప్రతినిధి): తమ వద్దకు వచ్చే వివిధ కంపెనీల ఫైళ్లను క్లియర్ చేసేందుకు మంత్రులు మామూలుగా డబ్బులు తీసుకుంటారంటూ మంత్రి కొండా సురేఖ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లోని కృష్ణ కాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్మించిన నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో గురువారం ఆమె మాట్లాడారు. "ఎంతోమంది బాలికలకు ఉన్నత విద్య అందిస్తున్న కాలేజీ తరగతి గదులు వర్షాకాలంలో జలమయమవుతున్నాయి. విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. పాతది కూలగొట్టి, కొత్త భవనం కట్టాలని కలెక్టర్ కూడా నా దృష్టికి తెచ్చారు. ఇందుకు



రూ.4.5 కోట్లు ఎక్కడి నుంచి తేవాలో దారీతెన్ను తెలియలేదు. మరి నేను అటవీ శాఖ మంత్రిగా ఉన్నాను కాబట్టి.. నా దగ్గరకు కొన్ని కంపెనీల ఫైళ్లు క్లియరెన్స్ కోసం వస్తాయి. మామూలుగా అలాంటి ఫైళ్లు వచ్చినప్పుడు మంత్రులు డబ్బులు తీసుకుని క్లియర్ చేస్తారు. అప్పుడు వాళ్లతో నేను అన్నా.. మాకు ఒక్క నయాపైసా ఇవ్వాల్సిన అవసరం లేదు. మీరు సమాజ సేవ చేయండి. మా స్కూల్ ఒకటి డెవలప్ చేయండి. మీ పేరు గుర్తుండి పోతుందని చెప్పా. అప్పుడు మా చేతుల్లో లేదు.. పై వాళ్లతో మాట్లాడతామని అరబిందో ఫార్మాకు చెందిన సదానంద రెడ్డి చెప్పారు. చివరకు సీఎస్ఆర్ నిధులు రూ.4.5 కోట్లతో కాలేజీ భవనం కడతామని చెప్పినప్పుడు నాకు సంతోషం కలిగింది" అని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. ఆ నిధులతో గ్రౌండ్, రెండం తస్థులతో 15 తరగతి గదులు, ఆడిటోరియం తరహాలో పెద్ద హాల్, 60 అధునాతన టాయిలెట్లు, నూతన ఫర్నిచర్ విద్యార్థినులకు అందుబాటులోకి రానుందని తెలిపారు.

### యాదగిరిగుట్ట స్వామి వారి దర్శనానికి

## మిస్ వరల్డ్ పోటీదారులు



**ఆలయ ప్రాంగణంలో కోలాటం.. స్వామివారికి పూజలు**

**సుందరీమణుల మనసు దోచిన చేనేత, ఇక్కత్ చీరలు**

**పోచంపల్లిలో ప్రత్యేక ఆకర్షణగా చేనేత వస్త్రాల ప్రదర్శన**

**'తెలంగాణ జరూర్ ఆనా' అంటూ అందగత్తెల నినాదాలు**

యాదాద్రి, మే 15 (ప్రజాకలం ప్రతినిధి) : ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలైన యాదగిరిగుట్ట, భూదాన్‌పోచంపల్లిలో మిస్ వరల్డ్ పోటీదారులు సందడి చేశారు. గురువారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రాన్ని ప్రపంచ సుందరీమణులు సందర్శించారు. కరేబియన్ గ్రూప్‌కు చెందిన తొమ్మిది దేశాల భామలు యాదగిరిగుట్టలో స్వామివారికి పూజలు నిర్వహించగా, ప్రపంచ పర్యాటక కేంద్రం భూదాన్‌పోచంపల్లిలో 25 దేశాలకు చెందిన ఆఫ్రికన్ అందగత్తెలు సందడి చేశారు. సుందరాంగులు తలలో మల్లెపూలు పెట్టుకుని.. లంగా వోణీలు, చీరలు ధరించి వచ్చారు. సాయంత్రం 5 గంటలకు బ్యాటరీ వాహనాల్లో ఆలయ ప్రాంగణంలోకి వెళ్లారు. 5.48 గంటలకు ఆలయ మాఢవీధుల్లోకి చేరుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అధికారులు వారికి స్వాగతం పలికారు. అన్నామాచర్య ట్రస్ట్ కళాకారుల నృత్య ప్రదర్శన, కోలాటం మధ్యలో అందాల భామలు నడుచుకుంటూ వెళ్లారు. బంగారు తాపడం ఉన్న గోపురాన్ని చూసి మంత్రముగ్ధులయ్యారు. స్వర్ణ ధ్వజ స్తంభం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. తూర్పు రాజగోపురం నుంచి త్రితల రాజగోపురం ద్వారా ఆలయంలోకి ప్రవేశించారు. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. పంచనరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ముఖ మండపంలో వేద పండితులతో ఆశీర్వచనం పొందారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి స్వామివారి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం అతిథి గృహానికి వెళ్లారు. అక్కడే కాసేపు సేదతీరిన తర్వాత 7.15 గంటలకు హైదరాబాద్ బయలుదేరారు. ప్రపంచ సుందరీమణులు 2.15 గంటల పాటు ఆలయంలో ఉన్నారు. వీరి రాకతో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనాలను నిలిపివేశారు.

**ఆలయ విశిష్టతను వివరించిన అధికారులు**

కొండపైకి చేరుకున్న అందగత్తెలకు వైటీడీఏ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు ఆలయ విశిష్టతను వివరించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సతీసమేతంగా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులతో కలిసి అఖండ దీపారాధన వరకు స్వాగతం పలికారు.

తరువాయి 2వ పేజీలో...

## దాడి చేస్తే బ్రహ్మోస్ ప్రయోగిస్తాం

### మే 17న ట్యాంక్‌బండ్‌లో తిరంగా ర్యాలీ

**రామప్ప గుడిలో విదేశీ వనితల కాళ్లు కడిగిస్తారా?**

**తెలంగాణ ఆడపడుచులకు ఇంతటి అవమానమా?: కిషన్‌రెడ్డి**



హైదరాబాద్, మే 15 (ప్రజాకలం ప్రతినిధి): పాకిస్థాన్ ఇకమీదట భారత్‌పై దాడి చేస్తే తమ ప్రభుత్వం క్యాండిల్స్ వెలిగిస్తూ ఊరుకోదని, బ్రహ్మోస్ ప్రయోగిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. యూపీఏ హయాంలో ఉగ్రవాద కార్యకలాపాలు అనేకంగా జరిగేవని, సంతాపాలు ప్రకటించి మర్చిపోతుండేవారని విమర్శించారు. గత పదేళ్లుగా మోదీ నాయకత్వంలో భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి, ఐఎసఐ నెట్‌వర్క్‌ను అంతం చేసిందని వెల్లడించారు. మే 17న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న భారత సైనికులకు మద్దతుగా నిలిచేందుకు, వారి త్యాగాలకు అభినందనగా ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. రామప్ప దేవాలయంలో విదేశీ వనితల కాళ్లు తెలంగాణ ఆడపడుచులతో కడిగించారంటూ కిషన్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఘటన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అహంకారానికి నిదర్శనమని దుయ్యబట్టారు. భారతీయులను విదేశీయుల ముందు మోకరిల్లేలా చేయడమే కాంగ్రెస్ సంస్కృతి అని విమర్శించారు.



### ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై

## సర్కారు నిర్లక్ష్యం

- రూ.8,000 కోట్లకు చేరిన బకాయిలు
- ప్రమాదంలో లక్షల మంది విద్యార్థుల భవితవ్యం
- తక్షణం చెల్లించండి.. సీఎంకు బండి సంజయ్ లేఖ

2లో

## పర్యావరణానికి జరిగిన నష్టాన్ని

# పూడ్చాల్సిందే..

మొదటి పేజీ తరువాయి...

పనులన్నీ ఆపేశామని, వైల్డ్ లైఫ్ సంరక్షణ చర్యలు కొనసాగిస్తున్నామని చెప్పారు. సీఈసీ నివేదిక బుధవారం రాత్రే తమకు అందిందని, దానికి బదులిచ్చేందుకు సమయం కావాలని విజ్ఞప్తి చేశారు.

**పునరుద్ధరిస్తారా!? జైలుకు పంపుతారా!?**

బుల్డోజర్లతో చదును చేసిన శాటిలైట్ ఫొటోలను సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సీఈసీ)కి ఫారెస్ట్ సర్వీస్ ఆఫ్ ఇండియా సమర్పించిందని, అక్కడ కేవలం రెండు రాత్రుల్లోనే 104 ఎకరాలకుపైగా చదును చేశారని అమికస్ క్యూరీ పరమేశ్వర్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అందులో 60 శాతం మోస్తరు, దట్టమైన అటవీ ప్రాంతం ఉన్నట్టు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దీంతో, చెట్ల నరికివేతకు పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? అని సీజేఐ బీఆర్ గవాయి ప్రశ్నించారు. చెట్ల ఎత్తు ఆధారంగా సెల్ఫ్ సర్టిఫికెట్ తీసుకున్నామని సింఘ్వీ బదులిచ్చారు. సెల్ఫ్ సర్టిఫికెట్ కాదని, ఎన్విరాన్ మెంట్ క్లియరెన్స్ (ఈసీ) తీసుకున్నారా? అని సీజేఐ మరోసారి ప్రశ్నించారు. కేవలం 50 హెక్టార్లకుపైగా ఉంటేనే ఈసీ క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని సింఘ్వీ తెలిపారు. అయితే, "అక్కడ అటవీ ప్రాంతంలోని చెట్లను నరికేసినట్లు ప్రాథమికంగా కనిపిస్తోంది. కంచ గచ్చిబౌలిలో పర్యావరణాన్ని పునరుద్ధరించకపోతే జైలుకు వెళ్లాల్సిందే. ఈ అంశంలో అధికారులను సమర్థించే ప్రయత్నం చేయకండి. చెట్ల నరికివేతలో ప్రధాన కార్యదర్శి సహా ఇతర అధికారుల ప్రమేయం ఉందని తెలుస్తోంది. లాంగ్ వీకెండ్‌ను ఆసరాగా చేసుకుని.. న్యాయస్థానాలకు సెలవు రోజులని తెలిసి అంత పెద్ద మొత్తంలో చెట్లను నరికేస్తారా? డజన్ల కొద్దీ బుల్డోజర్లు తీసుకొచ్చి విధ్వంసం చేస్తారా? వారాంతంలో చెట్లు నరకడంలో ఆంతర్యం ఏమిటి? సుస్థిర అభివృద్ధికి మేమేమీ వ్యతిరేకం కాదు. మిస్టర్ సింఘ్వీ.. మీరసలు బుల్డోజర్ల ఫొటోలు చూశారా? ఇది పూర్తిగా ముందస్తు ప్రణాళికతోనే జరిగినట్టు కనిపిస్తోంది. కోర్టు ధిక్కరణ నుంచి అధికారులను కాపాడుకోవాలని చూడొద్దు. ప్రభుత్వం ముందు రెండు అవకాశాలు మాత్రమే ఉన్నాయి. అడవిని పునరుద్ధరిస్తారో? లేదా అక్కడే నిర్మించే తాత్కాలిక జైలుకు సీఎస్ సహా అధికారులను పంపుతారో నిర్ణయించుకోండి" అని సీజేఐ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మొక్కలు నాటుతున్నాం: సింఘ్వీ**

ఇప్పటికే అడవి పునరుద్ధరణ చర్యలు తీసుకున్నామని, అందులో భాగంగా మొక్కలు నాటుతున్నామని ధర్మాసనానికి అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. ఈ మేరకు ఫొటోలతో కూడిన పూర్తి నివేదికను కోర్టుకు అందజేస్తామని వివరించారు. అయితే, చెట్లు నరికేసిన స్థలంలోనే మొక్కలు నాటుతున్నారా? అని సీజేఐ ప్రశ్నించారు. అయితే, అక్కడ కాకుండా మరోచోట మొక్కలు నాటుతున్నారని ప్రతివాదులు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సింఘ్వీ అభ్యంతరం తెలిపారు. అయితే, వాదనల్లోకి వెళ్లేందుకు కోర్టు నిరాకరించింది. అక్కడ అడవిని పునరుద్ధరిస్తున్నారా? లేదా? అనేదే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. సింఘ్వీ తన వాదనలు కొనసాగిస్తూ.. ఆ స్థలంలో ఎలాంటి అభివృద్ధి చేయాలనే అంశంపై సుమారు ఏడాదిగా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. అంతేతప్ప ఇది కేవలం వారాంతంలో తీసుకున్న నిర్ణయమేమీ కాదని స్పష్టం చేశారు. అయితే, చెట్ల నరికివేతను సోమవారం ఎందుకు ప్రారంభించలేదని సీజేఐ ప్రశ్నించారు. దాంతో, తమ తదుపరి నివేదికలో అన్నింటికీ స్పష్టతనిస్తామని సింఘ్వీ బదులిచ్చారు. కాగా, సీఈసీ నివేదికకు కౌంటర్ దాఖలు చేయడానికి ఎంత సమయం కావాలని సీజేఐ ప్రశ్నించగా.. జూలై వరకు సమయం ఇవ్వాలని సింఘ్వీ కోరారు. దీనికి సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి అభ్యంతరం తెలిపారు.

**అలాంటి ప్రణాళికేదీ లేదు: నిరంజన్ రెడ్డి**

అడవి పునరుద్ధరణకు ప్రభుత్వం వద్ద ప్రణాళికేదీ లేదని ఇంప్లీడ్ పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు రాబోయే వర్షాకాలం సరైనదని, హైదరాబాద్‌లో మాన్ సూన్ సీజన్ జూన్ 10 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీ నిర్మాణాల కోసం ఆలోచన చేస్తోందని, కానీ, పునరుద్ధరణ చర్యలేమీ తీసుకోవడం లేదని తెలిపారు. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే జూలై వరకు వాయిదా కోరుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా, ప్రభుత్వం ఇటీవల సమర్పించిన నివేదికలోని అంశాలను ప్రస్తావించేందుకు సింఘ్వీ ప్రయత్నించగా, సీజేఐ అడ్డుకున్నారు. చెట్ల నరికివేత ప్రదేశంలో జింకలు, నెమళ్లు స్పష్టంగా ఉన్నాయని, మళ్లీ దానిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు ఎందుకని ప్రశ్నించారు.

**3 పాఠశాలలను కూల్చివేశారు: వరుణ్ ఠాకూర్**

కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేత సమయంలో విజిల్ బ్లోయర్లు, విద్యార్థులపై కేసులు నమోదు చేశారని సీనియర్ న్యాయవాది వరుణ్ ఠాకూర్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 200 మంది విద్యార్థులపై క్రిమినల్ కేసులు పెట్టారని, ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయని, పరీక్షలు రాయాల్సిన కొందరు విద్యార్థులు జైళ్లలో ఉన్నారని తెలిపారు. విద్యార్థులపై కేసులు కొట్టేసేలా ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. విద్యా సంవత్సరం మధ్యలోనే మూడు పాఠశాలలను కూల్చివేశారని చెప్పారు. దీనిపై సీజేఐ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ఈ కేసును గతంలోనూ (సీజేఐ కాకముందు) నేనే విచారించాను. ఇప్పటి వరకూ స్కూళ్ల కూల్చివేత ఆరోపణలు రాలేదు. అక్కడికి వెళ్లి పరిశీలించిన అనేక కమిటీలు కూడా తమ నివేదికల్లో ఈ అంశాన్ని ప్రస్తావించలేదు" అని వ్యాఖ్యానించారు. తాము కూడా మొదటిసారిగా ఈ ఆరోపణలు వింటున్నామని సింఘ్వీ తెలిపారు. అయితే, సుమోటో కేసుతో కలిపి దీనిని (ఐఏ) విచారించడం కుదరదని, కావాలంటే, మరో పిటిషన్ దాఖలు చేసుకోవాలని సీజేఐ సూచించారు. కాగా, ఓ స్వచ్ఛంద సంస్థ తరఫున మోహిత్ రావు వాదనలు వినిపిస్తూ.. అక్కడ జరిగిన విధ్వంసానికి సంబంధించి తాము స్పష్టమైన ఫొటోలతో కూడిన ఆధారాలు సమర్పించామని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, అన్ని పిటిషన్లను సుమోటోతో కలపవద్దని సీజేఐ తెలిపారు. తమ పిటిషన్ మొదటి నుంచీ ఉన్నదేనని, మరోసారి ధర్మాసనం దృష్టికి తీసుకొస్తున్నానని మోహిత్ రావు స్పష్టం చేశారు. తమ పిటిషన్‌లో బుల్డోజర్లతో చదును, అడవిని నిర్మూలించే, జంతువులు, పక్షులు అక్కడ నివాసం ఉండే ఆధారాలతో కూడిన చిత్రాలు జత చేశామని తెలిపారు. దీనిపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రాలేదన్నారు. దాంతో, రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ పిటిషన్‌లోనే అన్నిటినీ పొందుపరిచామని సింఘ్వీ బదులిచ్చారు. అలాగయితే.. ఆ కాపీని మోహిత్ రావుకు అందజేయాలని సీజేఐ ఆదేశించారు. తదుపరి విచారణను జూలై 23కు వాయిదా వేశారు.

**అటవీ ప్రాంతంగా కంచ గచ్చిబౌలి భూములు**

హైదరాబాద్ : కంచ గచ్చబౌలి భూములను అటవీ ప్రాంతంగా ప్రకటించాలని కేంద్ర సాధికార కమిటీ (సీఈసీ) సిఫారసు చేసింది. ఆ భూముల నిర్వహణను అటవీ శాఖకు అప్పగించాలని కోరింది. అలాగే, అక్కడున్న జీవ వైవిధ్యం దృష్ట్యా ఆ భూములను వన్యప్రాణి సంరక్షణ చట్టం–1972 కిందకు తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించింది. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి సీఈసీ ఏప్రిల్‌లో మధ్యంతర నివేదిక ఇచ్చిన విషయ తెలిసిందే. తాజాగా తుది నివేదికను సుప్రీం కోర్టుకు తాజాగా సమర్పించింది. ఇందులో అనేక కీలకమైన సిఫారసులు చేసింది. "ఆ ప్రాంతంలో కొట్టేసిన చెట్ల స్థానంలో మళ్లీ మొక్కలు నాటి దట్టమైన పచ్చదనం పెంపొందించేలా చేయాలి. వచ్చే వర్షాకాలంలోనే ఈ పని చేపట్టాలి. భూసార, జల సంరక్షణ కార్యక్రమాలను కూడా చేపట్టాలి. అక్కడి జల వనరులన్నింటినీ వెట్ ల్యాండ్స్ సంరక్షణ, నిర్వహణ నిబంధనలు–2017 ప్రకారం సంరక్షించాలి. జీహెచ్ఎంసీ ఆ ప్రాంతంలో సరైన మురుగునీటి శుద్ధి ప్లాంట్లను వచ్చే ఏడాది కాలంలో ఏర్పాటు చేయాలి" అని సూచించింది. ఇక, రాష్ట్రంలోని అటవీ భూములను గుర్తించడానికి నిపుణుల కమిటీని రాష్ట్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించాలని, ఆ కమిటీలో క్షేత్రస్థాయి అటవీ అధికారులు, వన్యప్రాణి నిపుణులు, జీవావరణవేత్తలు, ఐటీ, రిమోట్ సెన్సింగ్ నిపుణులు, సర్వే ఏజెన్సీలు ఉండాలని పేర్కొంది. కోర్టు ఆదేశాల ప్రకారం అటవీ ప్రాంతాల్లా ఉన్నవాటిని ఈ కమిటీ గుర్తించాలని, ప్రైవేటు భూముల కంటే ప్రభుత్వ భూములను అటవీ ప్రాంతాలుగా గుర్తించే విషయంలో కమిటీ మరింత కఠినంగా ఉండాలని సిఫారసు చేసింది. రాజ్యాంగంలోని 48ఎ, 21 ప్రకరణల ప్రకారం ప్రభుత్వంపై సదరు బాధ్యత ఉంటుందని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో అటవీ భూముల్లాంటివి ఎక్కువగానే ఉంటాయని, పట్టణ ప్రాంతాల్లో అక్కడక్కడా మాత్రమే ఉంటాయని, డీమ్డ్ ఫారెస్టుగా ఏ భూమిని గుర్తించాలన్న విషయంపై నిపుణుల కమిటీ ఈ వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలని తెలిపింది. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఉన్నతస్థాయి కమిటీని వేయాలని సిఫారసు చేసింది. ఇందులో పీసీసీఎఫ్, సీసీఎల్ఏ, న్యాయ నిపుణులు, పర్యావరణవేత్తలు ఉండాలని సూచించింది. ప్రభుత్వ, సంస్థలకు చెందిన భూములను అటవీ ప్రాంతాలుగా గుర్తించేందుకు ఎలాంటి పద్ధతి అనుసరించాలన్న దానిపై ఈ కమిటీ పని చేయాలని సిఫారసు చేసింది. అలాగే, సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా నెరవేర్చేలా ఈ కమిటీ పర్యవేక్షించాలని సూచించింది. సీఈసీ సూచనల మేరకు కంచ గచ్చబౌలిలో తొలగించిన చెట్ల పరిమాణాన్ని నిర్ధారించేందుకు ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియాకు అయిన రూ.14.52 లక్షల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, ఆ మొత్తాన్ని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియాకు చెల్లించాలని సూచించింది.

## యాదగిరిగుట్ట స్వామి వారి దర్శనానికి

# మిస్ వరల్డ్ పోటీదారులు

మొదటి పేజీ తరువాయి... అందాల భామలు పశ్చిమ, ఉత్తర తిరువీధుల నుంచి వస్తుండగా కళాకారులతో కలిసి రెండు నిమిషాల పాటు కోలాటం, నృత్యం చేశారు.

**ఫ్యాషన్ షో అదుర్స్..**

ప్రపంచ అందగత్తెలే అసూయ పడేలా భారతీయ నారీమణుల ఇక్కత్ చీరల ఫ్యాషన్ షో అద్భుతంగా సాగింది. సంప్రదాయం ఉట్టిపడేలా ధరించిన చేనేత, ఇక్కత్ వస్త్రాలతో షో చేసిన యువతీయువకులు యాంపీ థియేటర్‌లో జోష్ నింపారు. షో జరుగుతున్నంత సేపు అందాల భామలు కళ్లార్పకుండా చూస్తూ చప్పట్లు, కేరింతలతో ప్రోత్సహించారు.

**మనసు దోచిన చేనేత, ఇక్కత్**

ఇక్కత్ చీరలకు ప్రసిద్ధి గాంచిన భూదాన్‌పోచంపల్లి ప్రపంచ సుందరీమణుల మనసు దోచుకుంది. తెలంగాణలోని చేనేత రంగాన్ని ప్రభుత్వం విశ్వవ్యాప్తం చేసేందుకు తీసుకుంటున్న చర్యల్లో బాగంగా మిస్ వరల్డ్ పోటీదారులను గురువారం పోచంపల్లికి తీసుకెళ్లింది. ఆఫ్రికాలోని 25 దేశాలకు చెందిన పోటీదారులు పోచంపల్లిలో చీరల తయారీ, డిజైన్, అద్దకం, ఇక్కత్ వస్త్రాలను చూసి అబ్బురపడ్డారు. మిస్‌వరల్డ్ పోటీల సందర్భంగా చేనేత, ఇక్కత్ వస్త్రాలపై దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం పోచంపల్లిలో ఫ్యాషన్ షో నిర్వహించింది. చేనేత వస్త్రాల తయారీ విధానాన్ని పరిశీలించిన ప్రపంచ అందగత్తెలు మైమరచిపోయారు. రంజు వాయిద్యం, నాదస్వరం, కోలాటాలతో పలికిన స్వాగతంతో సంబరపడిపోయారు. చేనేతల కళాత్మక వస్త్రాలు సుందరీమణులను ఆకట్టుకున్నాయి. నుదుటిన బొట్టు పెట్టి, పూలమాలలు అందిస్తూ సుందరాంగులకు ఆత్మీయ స్వాగతం పలికారు. పోచంపల్లి చేనేత టూరిజం పార్కు ప్రవేశ ద్వారం వద్ద ఫొటోలకు పోజులిస్తూ 'తెలంగాణ జరూర్ ఆనా' అంటూ నినాదాలు చేశారు. ఇక్కత్ చీరల తయారీని చూసి ఆశ్చర్యచకితులయ్యారు. చేనేత టూరిజంపార్కులో కళాకారులు ప్రదర్శించిన రంజు, కిన్నెర వాయిద్యాలు మంత్రముగ్ధులను చేశాయి. కొందరు భామలు రంజు వాయించగా, మరికొందరు సంగీతానికి తగ్గట్లుగా నాట్యం చేశారు. మెహందీ స్టాల్ వద్ద గోరింటాకు డిజైన్లు వేయించుకున్నారు. యాంపీ థియేటర్‌లో పోచంపల్లి ప్రస్థానం, చేనేతపై వీడియోను వీక్షించారు.

**నేడు పిల్లలమర్రికి సుందరీమణులు**

ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన అందగత్తెలు శుక్రవారం పాలమూరు సమీపంలోని 750 ఏళ్ల చరిత్ర కలిగిన పిల్లలమర్రిని సందర్శించనున్నారు. మూడున్నర ఎకరాల్లో విస్తరించిన ఈ మహావృక్షం ప్రపంచ గుర్తింపు పొందింది. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుంచి వచ్చిన వారిలో 22 మంది మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి 3 ప్రత్యేక బస్సుల్లో సాయంత్రం 5 గంటలకు పిల్లలమర్రికి చేరుకుంటారు. 2 గంటల పాటు అక్కడ గడపనున్నారు. ముందుగా 16వ శతాబ్దం నాటి రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయానికి వెళ్తారు. అనంతరం అక్కడే ఉన్న మ్యూజియాన్ని సందర్శిస్తారు. మ్యూజియంలో తెలంగాణ చరిత్ర–సంస్కృతి ఆనవాళ్లు, హిందూ, బౌద్ధ, జైన మతాలకు సంబంధించిన శిల్పాలను సందర్శించనున్నారు.

**ఎకో పార్కుకు అందాల భామలు..**

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరుకు శుక్రవారం మరికొందరు ప్రపంచ అందగత్తెలు రానున్నారు. ఎక్స్‌పీరియం ఎకో ఫ్రెండ్లీ పార్కులో సందడి చేయనున్నారు. పార్కులోని ప్రకృతి అందాలను తిలకించనున్నారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 7గంటల వరకు పార్కులో గడపనున్నారు. ఈ సందర్భంగా పార్కులోని వివిధ జాతుల మొక్కలు, వృక్షాల విశిష్టతలను నిర్వాహకులు వారికి వివరించనున్నారు. కాగా, మిస్‌వరల్డ్ పోటీదారులు ఆదివారం సచివాలయానికి వెళ్లనున్నారు. సాయంత్రం 5.30నుంచి 7.30వరకు అక్కడే ఉంటారు.

# ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు

మొదటి పేజీ తరువాయి...

కాళేశ్వరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడం కోసం మంత్రి శ్రీధర్‌బాబు రూ.100 కోట్లు అడిగారని, రూ.200 కోట్లు అయినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని, ఇక్కడ గోదావరి పుష్కరాల పనుల్లో భాగంగా ఆలయానికి సంబంధించి శాశ్వత అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. గోదావరి నది ఈ ప్రాంతానికి ఆశీర్వాదం లాంటిదన్నారు. పుష్కరాల్లో స్నానం చేయడం అంటే చేసిన తప్పులు కడుక్కోవడమేనని, తప్పులు చేసినా, చేయకున్నా పుష్కర స్నానం చేసి మంచి తపనతో ముందుకు వెళ్లాలన్నారు. ఒకప్పుడు దేశ ఆర్థిక గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించిన పీవీ నరసింహారావులాగే ప్రస్తుతం తెలంగాణ అభివృద్ధి కోసం పెట్టుబడులు తేవడంలో తనకు చేదోడు వాదోడుగా ఉంటున్న మంత్రి శ్రీధర్‌బాబు ఈ ప్రాంతం వ్యక్తి కావడం అదృష్టమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ అభివృద్ధికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తేవడంలో శ్రీధర్‌బాబు తనకు చేదోడు వాదోడుగా ఉన్నారని చెప్పారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు కూడా మాట్లాడారు. గురువారం సాయంత్రం 4.14 గంటలకు హెలికాప్టర్‌లో కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... నేరుగా ప్రధాన ఘాట్‌కు చేరుకుని 15 అడుగుల సరస్వతీ మాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించారు. కొత్తగా నిర్మించిన జ్ఞాన సరస్వతీ ఘాట్‌ను ప్రారంభించారు. వీఐపీ ఘాట్‌కు సరస్వతీ ఘాట్‌గా నామకరణం చేశారు. అనంతరం పుష్కర స్నానమాచరించి, సరస్వతీ మాతకు ప్రభుత్వం తరఫున చీర, సారెను సమర్పించారు. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మహాదేవుని దర్శించుకుని, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సరస్వతి నదీ ఒడ్డుకు చేరుకుని మహానదీహారతిలో పాల్గొన్నారు.

**సరస్వతీ పుష్కరాలకు వచ్చిన తొలి సీఎం రేవంత్**

సరస్వతీ నది పుష్కర చరిత్రలో సీఎం పాల్గొనడం ఇదే తొలిసారి. 2013లో ఈ పుష్కరాల కోసం నాటి ప్రభుత్వం కేవలం రూ.14 లక్షలే కేటాయించింది. ప్రస్తుత పుష్కరాల కోసం సీఎం రేవంత్ 37 కోట్లు కేటాయించటంతో పాటు సరస్వతీమాత ఏకశిలా విగ్రహం, పుస్తక ఆకృతి విగ్రహాన్ని గోదావరి నది ఒడ్డున ఏర్పాటు చేశారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్‌లను భారీ హంగులతో నిర్మించారు.

**వైభవంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం**

సరస్వతీ నది పుష్కర సంరంభానికి గురువారం అంకురార్పణ జరిగింది. స్వామీ మాధవానంద సరస్వతి తెల్లవారుజామున 5.44 గంటలకు శ్రీకారం చుట్టారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య సరస్వతీ నదికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, చీర, సారె, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, పంచామృతాలు సమర్పించారు. నదిలో పుణ్యస్నానమాచరించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆయన సతీమణి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ పూజలు నిర్వహించారు. పుష్కరాల్లో తొలిరోజు సుమారు 20 వేలకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని అంచనా. 600 మంది వేద పండితులు పాల్గొన్నారు. గురువారం రాత్రి 8 గంటలకు కాశీ పండితులు నవరత్న హారతిని వైభవోపేతంగా నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం ఉదయం కాళేశ్వరం రానున్నారు.

# రామప్ప ఘటనపై సర్కారు సీరియస్

### సుందరీమణుల కాళ్లు తుడిచారా.. నీళ్లు ఇచ్చారా? - వేయి స్తంభాల గుడిలో ఏర్పాట్లపైనా ఆరా



వరంగల్, మే 15 : ప్రపంచ సుందరీమణుల ఓరుగల్లు టూర్ వివాదాస్పదం కావటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. రామప్పలో అసలు ఏం జరిగింది? అనే దానిపై ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా నివేదికలు తెప్పించుకుంటోంది. వరంగల్ వెయ్యి స్తంభాల గుడితో పాటు ములుగు జిల్లా రామప్పలో సుందరీమణులు కాళ్లు కడుక్కునేందుకు రాగి తాంబాలాలు, చెంబులను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో రామప్పలో అందాలభామలు కాళ్లపై కొందరు వలీంటర్లు నీళ్లు పోయగా, వారిలో ఒకరు ఓ అందాల భామ కాళ్లను తెల్లని వస్త్రంతో తుడిచినట్టుగా వీడియోల్లో రికార్డయింది. విదేశీ వనితల వద్ద ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. రామప్పలో అసలేం జరిగింది? అందాల భామల కాళ్లకు నీళ్లు ఇవ్వాలని లేదా కాళ్లను వస్త్రంతో తుడవాలని ఎవరైనా ఆదేశించారా? లేదంటే అనుకోకుండా జరిగిందా?అనే కోణంలో విచారణ జరుపుతున్నట్టు సమాచా రం. రామప్పలో కార్యక్రమాన్ని ఏ అధికారి సమన్వయం చేసుకుంటున్నారు? ఆ సమయంలో ఆ అధికారి ఎక్కడికెళ్లారు?అనే కోణంలోనూ ఆరా తీస్తున్నారు. పత్రికలతోపాటు సోషల్ మీడియాలో ఈ ఘటన వైరల్ కావటంతో ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యలకు దిగుతున్నట్టు తెలిసింది.

**వేయిస్తంభాల గుడిలో ఏర్పాట్లపై..**

హనుమకొండలోని వేయిస్తంభాల గుడిలో ఏర్పాట్లు అసంతృప్తిగా ఉన్నాయనే ప్రచారం జరిగింది. ఆలయం ఆవరణలో చీకటి వాతావరణం ఉండటం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయకుండా సాదాసీదాగా నిర్వహించటంపై ఉన్నతాధికారులు ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది. మీడియాకు అనుమతిచ్చేందుకు అడ్డగోలు నిబంధనలు పెట్టిన అధికారులు.. ప్రజాప్రతినిధుల అనుచరులను అనుమతించడం ఏంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం రాత్రి 9గంటలకే హరిత కాకతీయ నుంచి హైదరాబాద్‌కు పంపించాల్సిన సుందరీమణులను సుమారు రాత్రి 11గంటల వరకు ఇక్కడే ఉంచడంపైనా ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నట్టు తెలిసింది. ఒకరిద్దరు అధికారులు, ప్రజాప్రతినిధుల అతి ప్రవర్తనతో ఆశించిన స్థాయిలో హరితలో సుందరీమణులకు అతిథ్యం అందలేదని చర్చ జరుగుతోంది. ఈ ఘటనలపై నిఘా వర్గాలు సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిసింది.

# మెట్రో చార్జీలు పెంపు

### కనిష్ఠంగా రూ.2, గరిష్ఠంగా రూ.16 వరకు - కొత్త ధరలు 17 నుంచి అమలులోకి

### మెట్రోరైలు చార్జీలను పెంచడం ఇదే తొలిసారి - ఎఫ్ఎఫ్‌సీ సిఫారసుల ప్రకారమే..: ఎల్ అండ్ టీ

హైదరాబాద్, మే 15 : హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ చార్జీలను పెంచారు. ఫేర్ ఫిక్సేషన్ కమిటీ (ఎఫ్ఎఫ్‌సీ) సిఫారసుల ప్ర కారం కనిష్ఠంగా రూ.2, గరిష్ఠంగా రూ.16 వరకు చార్జీలు పెంచామని ఎల్ అండ్ టీ సంస్థ గురువా రం తెలిపింది. పెరిగిన చార్జీలు శనివారం(మే 17) నుంచి అమలులోకి వస్తాయని పేర్కొంది. మె ట్రో రైలు అందుబాటులోకి వచ్చాక టికెట్ ధరలను పెం చడం ఇదే తొలిసారి. కరోనా అప్పుడు మెట్రో ఆదా యం భారీగా పడిపోయింది. ఆ తర్వాత మహాలక్ష్మి పథకం పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్ప నతో మెట్రో ఆదాయంపై ప్ర భావం చూపెడుతోంది. రోజుకు రూ. కోటికి పైగా నష్టాలతో మెట్రో నడుపుతున్నామని అధికారులు చాలాకాలంగా చెబుతున్నారు. అయితే, టికెట్ ధరల సవరణపై ఎల్‌అండ్‌టీ, మెట్రో, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వి జ్ఞప్తి మేరకు కేంద్రం 2022 సెప్టెంబరు 5న ఫేర్ ఫి క్సేషన్ కమిటీ (ఎఫ్ఎఫ్‌సీ)ని నియమించింది. హైకోర్టు మాజీ జడ్జి సారథ్యంలో ఏర్పాటైన ఆ కమిటీ హైదరాబాద్‌లో ప్రజాభిప్రా య సేకరణ చేపట్టి 2023 జనవరి 25న కేంద్రానికి నివేదిక సమర్పించింది. అదే నెలలో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం మొదలవ్వడంతో చార్జీల పెంపు అంశం మరుగున పడింది. చార్జీల పెంపునకు ఎల్ అండ్ టీ, మెట్రో అధికారులు ఏడాదిన్నరగా ప్రయత్నిస్తున్నా ప్రభుత్వం ఆ ప్రతిపాదనను పక్కనపెడుతూ వస్తోంది. చివరికి, నాటి, ఎఫ్ఎఫ్‌సీ కమిటీ సిఫారసుల మేరకే ఇప్పుడు చార్జీలను సవరించారు. మెట్రో రైలు టికెట్ ధరల పెంపును లెఫ్ట్ పార్టీల నేతలు, ప్రయాణికులు తీ వ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టికెట్ ధరల పెంపు సామాన్య, మధ్య తరగతి ప్రజల కు భారమని ప్రోగ్రెసివ్ యూత్ ఫర్ లీగ్ (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ ప్రదీప్, డీవైఎఫఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎండీ జావిద్ పేర్కొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సర్కారు నిర్లక్ష్యం

### రూ.8,000 కోట్లకు చేరిన బకాయిలు - ప్రమాదంలో లక్షల మంది విద్యార్థుల భవితవ్యం

### తక్షణం చెల్లించండి.. సీఎంకు బండి సంజయ్ లేఖ

హైదరాబాద్, మే 15: ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత ధోరణితో లక్షల మంది పేద విద్యార్థుల భవితవ్యం ప్రమాదంలో పడిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు రూ.8,000 కోట్లకు పెరిగిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణం చెల్లించాలంటూ గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఇకపై నిర్ణీత కాల పట్టిక ప్రకారం వాయిదాల్లేకుండా చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో సంక్షోభంలో చిక్కుకున్న ప్రైవేటు కాలేజీలు, అధ్యాపకులకు వేతనాలు చెల్లించలేని దుస్థితి నెలకొందన్న బండి సంజయ్.. వేల సంఖ్యలో కాలేజీలు అప్పులతో మూత పడుతున్నాయని గుర్తు చేశారు. కోర్సులు పూర్తిచేసిన పేద విద్యార్థులు సర్టిఫికెట్లు పొందక.. ఉద్యోగాలకు దరఖాస్తు చేయలేక.. ఉన్నత విద్యనభ్యసించలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. కాలేజీ యాజమాన్యాలకూ విద్యార్థులకు మధ్య జరిగిన గొడవలు పోలీస్ స్టేషన్ల వరకూ వెళుతున్నా పట్టించుకోరా? అని రాష్ట్ర సర్కారును నిలదీశారు. 'ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఓటీఎస్ కింద సెటిల్ చేసి, ఇక నుంచి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే చెల్లిస్తామని గతంలో జేఎన్‌టీయూలోనూ, అసెంబ్లీలోనూ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు' అని బండి సంజయ్ గుర్తు చేశారు. తక్షణం ఫీజు బకాయిలు చెల్లించకపోతే, తదుపరి పరిణామాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని ఆ లేఖలో బండి సంజయ్ పేర్కొన్నారు.





## చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ శషికాంత్ జన్మదిన వేడుకలు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మే 15.


యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిందం శషికాంత్ జన్మదిన వేడుకలను దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్, రాయపోల్ మండలాలలో సింధం శశికాంత్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయపాల్ రెడ్డి, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు లాలు, రాయపోల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ ముదిరాజ్, దౌల్తాబాద్ మండల ఉప అధ్యక్షుడు మద్దెల స్వామి, దౌల్తాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంచమి వినోద్, అనిల్ గౌడ్ యువజన కాంగ్రెస్ సిద్దిపేట్ జిల్లా సెక్రెట్రీ, లింగారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, ఈ.స్వామి, తుడుం ఇంద్రకరణ్, వీరారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు పాపని ఆంజనేయులు, బి.దుర్గ ప్రసాద్, యం.స్వామి, తుడం నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీశ్రీశ్రీ త్రినేత్ర హనుమాన్ ఆలయ

# జాతర మహోత్సవం

వనస్థలిపురం,మే 15(ప్రజా కలం):

సాహెబ్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ త్రినేత్ర హనుమాన్ ఆలయ జాతర మహోత్సవం గ్రామ ప్రజలు, ఈవో మురళీకృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి మూడు రోజుల్లో భాగంగా రెండవ రోజు కనుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా జాతర మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున



పాల్గొన్నారు. ఈ జాతరలో, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రెండవ రోజు గురువారం నాడు కళ్యాణ మహోత్సవం నిర్వహించి ఊరేగింపు కార్యక్రమం కాలనీ పురవీధుల్లో ఎంతో భక్తి శ్రద్ధలతో డీజే పాటలతో నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఘనంగా జాతర మహోత్సవం నిర్వహిస్తామని అన్నారు. వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసామని అన్నారు. తమకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ ఆంజనేయ స్వామి దయ వల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్దగోని చంద్రకాంత్ గౌడ్, నాగరాజ్, నాంపల్లి నాగరాజ్, నారాయణ, మహేష్, బిక్షపతి, బాల్ రాజ్, శ్రీనివాస్, గ్రామ ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ గ్రామస్తులు బాధలు వర్ణనితం

- అడ్రస్ లేని మల్లన్న సాగర్ గ్రామాలు
- తొగుట మండలం నుండి ఐదు గ్రామాల తొలగింపు
- దహన సంస్కారాలకు స్మశాన వాటిక కరువు
- మున్సిపాలిటీలో విలీనం కానీ వైనం
- జీతాలు రాక పంచాయతీ కార్మికులు, తీరని గ్రామస్తుల కష్టాలు



గజ్వేల్:15 మే ( ప్రజా కలం ప్రతినిధి)

మల్లన్న సాగర్ ముంపు గ్రామాలకు అడ్రస్ కూడా ఇప్పటివరకు అధికారులు చెప్పడం లేదని, సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న మాకు దిక్కవరం అంటూ మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన వేముల గట్టు గ్రామ ప్రజలు ఆయన వ్యక్తం చేశారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని వేముల గట్టులో గ్రామ ప్రజలు, పారిశుద్ధ కార్మికులు గురువారం విలేకరులతో మాట్లాడారు. మల్లన్న సాగర్ లో ముంపుకు గురైన వేముల గట్టు, ఏటిగడ్డ కిష్టాపూర్, పల్లెపహాడ్, బ్రాహ్మణ బంజరుపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలను తొగుట మండలం నుండి ప్రభుత్వం తొలగించినట్లు అధికారులు వెల్లడించారని, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ను తమ గ్రామాల గురించి అడగగా, తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని చెప్పారన్నారు. అటు తొగుట మండలం నుంచి తొలగించబడి, ఇటు మునిసిపల్ లో విలీనం కాకపోగా ముంపు గ్రామాల అడ్రస్ ప్రశ్నార్థకంగా మారింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం తాగునీరు విద్యుత్ దగ్గర సేవలను అందించడానికి ఇప్పటివరకు విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శులను సైతం జిల్లా అధికారులు అక్కడి నుండి వేరే ప్రాంతాలకు బదిలీ చేశారు. ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు పేరుకు మాత్రమే ఉన్న వారి ద్వారా ఎలాంటి నిధులు మంజూరు కానీ పనులు కానీ జరగడంలేదని గ్రామస్తులు వాపోయారు. పునరావాస గ్రామాలలో ప్రజల జనన మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేయడానికి అధికారులు ఎవరూ లేకపోవడంతో విద్యార్థుల ఉన్నత చదువులు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు తదితర సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఐదు నెలల నుండి జీతాలు రాక ద్వాక్రా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ ను అడిగిన మంత్రి సంతకం చేస్తే గాని జీతాలు రావటం కరాకండిగా చెప్పేశారని పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు రాకపోవడంతో కుటుంబ భారం మోయలేకపోతున్నామని రోజు గడవడానికి కూడా ఇబ్బందిగా ఉంది అప్పులు చేయాల్సి వస్తుందని కార్మికుల వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా మంత్రి ఈ విషయంలో కల్పించుకొని మాకు వెంటనే జీతాలు చెల్లించేలా చూడాలని కోరారు. అలాగే గ్రామాలలో పెండింగ్ ఉన్న ప్లాట్లు, ప్యాకేజీలు వెంటనే ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని, కొన్ని ప్లాట్లు చూపించి రిజిస్ట్రేషన్ చేసినా భూములు మాత్రం అప్పగించడం లేదని వెంటనే అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్లాట్లు రాని వారంతా గజ్వేల్ పట్టణనికి కేటాయించిన డబుల్ బెడ్ రూంలో ఉండడంతో అక్కడి లబ్ధిదారులకు పునరావాసులకు నిత్యం గొడవలు జరుగుతున్నాయని, పునరావాసుల ప్యాకేజీలు అందిస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఒంటరి మహిళలు, 65 సంవత్సరాలకు పైబడి ఉన్న వృద్ధులకు కూడా ప్యాకేజీలు ఇవ్వాలని కోర్టు ఆదేశించినా గతంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో వాటిని నిలిపివేశారని, వెంటనే వాటిని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో స్మశాన వాటికలు లేకపోవడంతో దహన సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లక్ష్మాపూర్ కనకయ్య, నాయకులు కోట బిక్షపతి, పురుషోత్తం రెడ్డి మాల్ పటేల్, జహంగీర్, దాతర్పల్లి నర్సింలు, సిద్దిపేట ఎల్లం, పెద్ది బాలకిషన్, కనకా గౌడ్, దొడ్ల చందు, పోతుగంటి శీను, గణపురం నరసింహులు, వంజరి నాగరాజు , యాదయ్య, తల మీద మల్లేశం, నీరుడి యాదగిరి, వడ్ల కనక చారి, పారిశుధ్య కార్మికులు జడల రమేష్, బండమీది గంగవ్వ, కనకయ్య, గౌరీ నరసింహులు, దేవిని నరసింహులు, నాగని రాజయ్య, ఎర్రవల్లి ఎడిగడ్డ కిష్టాపూర్, పల్లె పహాడ్, బ్రాహ్మణ బంజరుపల్లి, లక్ష్మాపూర్ తదితర గ్రామాల కార్మికులు కూడా పాల్గొన్నారు.



## న్యాయవాదికి "ధమ్మపథం" బహుకరించిన ప్రఖ్యాత బౌద్ధ గురువు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)మే 15:

ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గంట సదానందం వారి సతీమణి సులోచన గార్లకు "ధమ్మపథం" అనే గొప్ప పుస్తకాన్ని ప్రఖ్యాత బౌద్ధ పండితులు బంతే ధమ్మ రఖి?త భేటీగా ఇచ్చారు. బంతే బుద్ధుడి సకల త్రిపిఠిక సాహిత్యాన్ని తెలుగు భాషలో అనువదించిన గొప్ప సాహిత్యవేత్త. ఇంతేగాక ప్రపంచ బుద్ధిస్ట దేశాల్లోని బౌద్ధ ఇతిహాసాలను అధ్యయనం చేసిన మహామేధావి. గత నలభై ఏళ్ల నుంచి లక్షల మందికి బౌద్ధ తత్వాన్ని నూరిపోసిన నిజమైన తథాగతుడు అనడంలో అతిశయోక్తి లేదు. జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో కీర్తిగాంచిన "మోక్షనంద బుద్ధ విహార్" ను ధమ్మ రఖ?త గారే ప్రజల కోసం స్వయాన స్థాపించారు. గురువారం ఉదయం అట్టి పావన స్థలానికి ఆ దంపతులు దర్శించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురు కొన్నానని, సంక్లిష్ట సమస్యలు వచ్చిన తాను డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగానని అన్నారు. అయితే తన జీవిత చివరి దశలోనైన మానవ కళ్యాణ బౌద్ధం ధమ్మం స్వీకరించ నున్నట్లు అభిప్రాయం వ్యక్తపర్చారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశించిన కలలను సహకారం చేస్తానని ఆయన గొప్ప ప్రకటన చేశారు.


దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

నం. Y/C.e-Auction/HYB/2025-26.
తేది:14.05.2025

PUB/0565

దక్షిణ మధ్య రైల్వే యొక్క హైదరాబాద్ డివిజన్‌పై "సకల విధ స్టాటిక్ సేవలు, అవుట్ ఆఫ్ హోమ్ కేటగిరీ & పార్కింగ్ స్టాండ్, క్లోక్‌రూమ్, పే & యూజ్ టాయిలెట్ల కాంట్రాక్ట్‌ల ద్వారా వాణిజ్య ప్రచార కాంట్రాక్టుల ప్రదానం. ఇ-వేలం షెడ్యూల్ దిగువ ఇవ్వబడినది.

| క్ర. సం | కేటగిరి | కేటలాగ్ నం | వివరాలు | వేలం తేది | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | ADVT-HYB-NZB-OH-126-25-1 (అవుట్ ఆఫ్ హోమ్ ప్రకటనలు) | HYB-ADVT-41 | నిజామాబాద్ వద్ద కాంటేశ్వర్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు RUB/ROB పై ప్రకటన హక్కులు. | 23.05.25 | 11:00 | 11.30 |
| 2 | ADVT-HYB-MDAK-OH-119-25-1 (అవుట్ ఆఫ్ హోమ్ ప్రకటనలు) | HYB-ADVT-41 | మెదక్, గజ్వేల్ & సిద్దిపేట రైల్వే స్టేషన్లలో అవుట్ ఆఫ్ హోమ్ కేటగిరీ కింద ప్రకటన హక్కులు. | 23.05.25 | 11.10 | 11.40 |
| 3 | MSS-HYB-VAR-BS-75-24-1 (సకల విధ స్టాటిక్ సేవలు-బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్) | HYB-ADVT-41 | విద్యానగర్‌లో బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్. | 23.05.25 | 11.20 | 11.50 |
| 4 | MSS-HYB-KRNT-Hlthk-13-24-1 (సకల విధ స్టాటిక్ సేవలు-హెల్త్ కియోస్క్) | HYB-ADVT-41 | కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్‌లో హెల్త్ కియోస్క్ స్థాపన, నిర్వహణ మరియు ఆపరేషన్. | 23.05.25 | 11.30 | 12.00 |
| 5 | MSS-HYB-ALW-GZ-81-25-1 (సకల విధ స్టాటిక్ సేవలు-గేమింగ్ జోన్) | HYB-ADVT-41 | అల్వాల్ రైల్వే స్టేషన్ వద్ద గేమింగ్ జోన్ ఏర్పాటు. | 23.05.25 | 11.40 | 12.10 |
| 6 | MSS-HYB-SFX-GZ-71-24-1 (సకల విధ స్టాటిక్ సేవలు-గేమింగ్ జోన్) | HYB-ADVT-41 | గేమింగ్ జోన్ (బాక్స్ క్రికెట్) నెలకొల్పుట. | 23.05.25 | 11.50 | 12.20 |
| 7 | MSS-HYB-MJF-PSKsk-85-25-1 (సకల విధ స్టాటిక్ సేవలు-పూజా సామాగ్రి కియోస్క్) | HYB-ADVT-41 | మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ వద్ద పూజా సమగ్ర కియోస్క్ ఏర్పాటు మరియు నిర్వహణ. | 23.05.25 | 12.00 | 12.30 |
| 8 | పార్కింగ్ | HYB-PRKG-0043 | 06 స్టేషన్లు అనగా సిద్దిపేట, మీర్జాపల్లి, అక్కన్నపేట, అల్వాల్ (ఇతర వైపు) గుండ్ల పోచంపల్లి ఫలక్‌నుమా, రైల్వే స్టేషన్లలో పార్కింగ్ లాట్‌ల ప్రదానం. | 29.05.25 | 11:30 | 12:50 |
| 9 | పే & యూస్ టాయిలెట్లు | HYB-PnU-006 | 02 స్టేషన్లు అనగా ఫలక్‌నుమ & ధర్మాబాద్ రైల్వే స్టేషన్లలో పే & యూజ్ టాయిలెట్ల ఆపరేషన్ మరియు నిర్వహణ. | 29.05.25 | 10:00 | 10:40 |
| 10 | పార్కింగ్ | HYB-PRKG-0044 | 02 స్టేషన్లు అనగా ఉమ్రి & ధర్మాబాద్ రైల్వే స్టేషన్లలో పార్కింగ్ లాట్‌ల ప్రదానం. | 30.05.25 | 12:00 | 12:40 |
| 11 | ADVT-HYB-GWD-OSN-113-25-1 ప్రకటనలు-స్టేషన్ ప్రాంగణం (నాన్ డిజిటల్) | HYB-ADVT-042 | GWD, KRNT, SRNR, SBBJ, VDI స్టేషన్లలో ప్రకటనల హక్కులు. | 30.05.25 | 11.30 | 12.00 |
| 12 | PnU-HYB-KCG-WRL-22-25-1 (పే అండ్ యూజ్-లాంజ్‌లు / వెయిటింగ్ / రిటైరింగ్ / క్లోక్ రూములు) | HYB-KCG-Cloak-1 | కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద క్లోక్ రూమ్ ఏర్పాటు మరియు ఆపరేషన్. | 30.05.25 | 10.00 | 10.30 |

A0697 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్


# రుణాల పేరుతో అమాయక మహిళలను మోసం చేశారు

### - 5 రోజుల్లో విచారణ పూర్తి చేస్తాం
### - జిల్లా ఆడిట్ అధికారి జయ శ్రీ

గజ్వేల్:15 మే
( ప్రజా కలం ప్రతినిధి)

మెప్మా రుణాల అవినీతిలో గజ్వేల్ మెప్మా అధికారులు, రిసోర్స్ పర్సన్ ల కీలక పాత్ర ఉన్నట్లు విచారణ అధికారి, జిల్లా ఆడిట్ ఆఫీసర్ జయశ్రీ తెలిపారు. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని మెప్మా మహిళా సంఘాలకు రుణాల మంజూరీలో జరిగిన అవకతవకలపై శ్యామల, లక్ష్మి బాలాజీ,నెహ్రూ శివ శంకర్ మహిళ గ్రూప్ ల ఫిర్యాదుతో అడిషనల్ కలెక్టర్ గారిమ అగర్వాల్ ఆదేశాల మేరకు జిల్లా ఆడిట్ ఆఫీసర్ జయ శ్రీ గురువారం విచారణ ప్రారంభించారు. మొదటిరోజు విచారణ పూర్తయిన అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. మహిళా సంఘాల్లోని అమాయక మహిళలను రుణాలు ఇప్పిస్తామని



మోసం చేసి మెప్మా ఆర్పీలు అధికారులే ప్లాన్ ప్రకారంగా డబ్బులు కాజేసినట్లు అర్ధమవుతుందన్నారు. మెప్మా అధికారులకు బ్యాంకు అధికారులకు కూడా సహకరించినట్లు తాము గుర్తించామన్నారు. అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు మహిళా సంఘాల సభ్యులందరికీ జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేస్తామన్నారు. ఇప్పటివరకు తాము చేసిన విచారణలో అమాయకమైన మహిళలను ఆసరాగా చేసుకుని బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించి ఆర్ పి తోపాటు మరొక మహిళ కూడా డబ్బులు కాదేశారని గుర్తించామన్నారు. మరో నాలుగు రోజులపాటు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి మహిళా సంఘాల సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ విచారణలో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి,మెప్మా సి ఓ రాజు, అధికారులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ నోటీస్ నెం.
36 to 40_DRM_W_HYB_25
తేది: 14.05.2025

PUB/0555

భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ రైల్వే మేనేజర్ / వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు తేది: 05.06.2025న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

1. టెండర్ నెం.: 36_DRM_W_HYB_25 పని పేరు : హైదరాబాద్ డివిజన్ : SC-DHNE సెక్షన్ : 2025-26 సంవత్సరానికి బలహీనమైన RUBల వద్ద నీరు నిలువ ఉండినప్పుడు వర్షపు నీటిని పంప్ చేయుట. సుమారు విలువ : (రూ.) 1,78,63,696/- బయానా : (రూ.) 2,39,300/-

2. టెండర్ నెం.: 37_DRM_W_HYB_25 పని పేరు : SC-DHNE సెక్షన్ : (DEN/LINES/HYB): 20 కి.మీ.ల ఫెన్సింగ్ పొడవు కొరకు RCC ప్రీకాస్ట్ ఇన్వర్టెడ్ T ఎలిమెంట్స్ ఉపయోగిస్తూ 130 kmph మరియు ఆపైన వేగానికి ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్ / సరిహద్దు గోడ ఏర్పాటు చేయుట. సుమారు విలువ : (రూ.) 9,36,06,076/- బయానా : (రూ.) 6,18,000/-

3. టెండర్ నెం.: 38_DRM_W_HYB_25 పని పేరు : HYB డివిజన్ : SC-DHNE సెక్షన్ : SC-DHNE సెక్షన్‌లో ప్రస్తుతమున్న ROBs (15 నం.ల) వద్ద స్టాండర్డ్ క్రాష్ బ్యారియర్స్ ఏర్పాటు చేయుట. సుమారు విలువ : (రూ.) 1,84,23,935/- బయానా : (రూ.) 2,42,100/-

4. టెండర్ నెం.: 39_DRM_W_HYB_25 పని పేరు : హైదరాబాద్ డివిజన్ : SC-DHNE సెక్షన్ : BVO-DHNE స్టేషన్ల మధ్య LC నం. 162 కు బదులుగా RUB వద్ద డ్రైయిన్ వర్క్ ప్రతిపాదిత నిర్మాణం. (LC నం. 162 & 164కు బదులుగా RUBs కొరకు ప్రతిపాదిత అనుబంధ పని - SC-DHNE సెక్షన్‌లోని పనికి సంబంధించి) సుమారు విలువ : (రూ.) 3,11,58,385/- బయానా : (రూ.) 3,05,800/-

5. టెండర్ నెం.: 40_DRM_W_HYB_25 పని పేరు : సికింద్రాబాద్ - డోన్ సెక్షన్ : (1) ADEN/KRNT పరిధిలో ప్రతిపాదిత భద్రతా సంబంధమైన ట్రాక్ నిర్వహణ పనులు. (2) ADEN/KRNT పరిధిలో ప్రతిపాదిత మిస్లేనియస్ ట్రాక్ పనులు. సుమారు విలువ : (రూ.) 2,47,68,403/- బయానా : (రూ.) 2,73,900/-

A0684 Sr. DEN/Co-ord/ హైదరాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/ వివరముల కొరకు మరియు టెండరు పత్రముల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.


# ఎక్సన్ అగ్రిసెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రైతుల క్షేత్ర ప్రదర్శన

గజ్వేల్ నియోజకవర్గం:15 మే 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

ఎక్సన్ అగ్రిసెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం ఇందుప్రియాల్ గ్రామంలో ఎక్సన్ అగ్రిసెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి వంకాయ నానో రకం పై చాకలి ఎల్లం వ్యవసాయ పొలంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్సన్ అగ్రిసెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి నాయిని శేఖర్ మాట్లాడుతూ ఎక్సన్ అగ్రిసెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి వంకాయ నానో అను రకం కాపు ఏపుగా దగ్గర,దగ్గరగా వచ్చి కాయ బరువుగా ఉండి,ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా కాయ రవాణాకు అనుకూలం అధిక దిగుబడి రావడం జరుగుతుందని తెలియజేశారు.చాకలి ఎల్లం మాట్లాడుతూ ఎక్సన్ అగ్రిసెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి వంకాయ నానో తక్కువ రోజులలో కోతకు వచ్చి,ఆకర్షణీయమైన రంగుని ఆకారాన్ని కలిగి,మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర రైస్ సేవా కేంద్రం ప్రొప్రైటర్ రుద్రారం శ్రీకాంత్,మధు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.





## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శుక్రవారం, మే 16, 2025



# నేడు రుద్రంగిలో మంత్రుల పర్యటన

## - రెవెన్యూ, హౌసింగ్ ఐ&పి.ఆర్ శాఖ మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
## - రెవెన్యూ, బీసీ శాఖ మంత్రుల పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్ల పై ప్రభుత్వ విప్ సమీక్ష సమావేశం

రుద్రంగి, మే 15, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో రెవెన్యూ, హౌసింగ్ ఐ%డ%పి.ఆర్ శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి చేయాల్సిన ఏర్పాట్ల పై విప్ గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ .. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి చట్టం ముందస్తుగా 4 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నిర్వహించామని, ప్రస్తుతం ప్రతి జిల్లాలో ఒక మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో రుద్రంగి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గతంలో ప్రభుత్వ భూములు వ్యవసాయం చేస్తున్న పేదలకు, దళితులు గిరిజనులకు అసైన్డ్ పట్టాలు, పోడు భూముల పట్టాలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. గత ధరణి చట్టం సమయంలో అసైన్మెంట్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ధరణి వ్యవస్థతో పేదలకు అనేక ఇబ్బందులు వచ్చాయని, సమస్యల పరిష్కారానికి రూల్స్ తీసుకుని రాలేదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీ మేరకు నూతనంగా భూ భారతి చట్టం రూల్స్ తో సహా ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అధ్యక్షుడిగా అసైన్మెంట్ కమిటీలను కూడా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని విప్ తెలిపారు. అసైన్మెంట్ కమిటీల ద్వారా ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటూ పట్టాలు రాని అర్హులు ఎవరైనా ఉంటే వారికి తప్పనిసరిగా అందజేస్తామని ప్రకటించారు. రుద్రంగి మండల కేంద్రానికి నేడు సాయంత్రం 4 గంటలకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ శాఖ



మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వస్తారని తెలిపారు. రుద్రంగి మండలంలో మంజూరైన 243 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం కూడా హౌసింగ్ శాఖ మంత్రి చేతులమీదుగా జరుగుతుందని తెలిపారు. రుద్రంగిలో ఇంటి కోసం పేదలు చేసుకున్న దరఖాస్తులు ఇంకా ఏమైనా పెండింగ్ లో ఉంటే వెంటనే మంజూరు చేయాలని జిల్లా ఉన్నతాధికారులను విప్ ఆదేశించారు. మంత్రి పర్యటనకు రైతులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఏర్పాటు పూర్తి చేయాలని ఆదేశించారు. రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహణకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, సంబంధిత ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు సూచించారు. రెవెన్యూ సదస్సుల వద్ద పారిశుధ్య నిర్వహణ, లైటింగ్ మొదలగు ఏర్పాట్లను ఎంపీడీవో పకడ్బందీగా పూర్తి చేయాలని, హెలిపాడ్ వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, టెంట్, కుర్చీలు, సభా వేదిక వంటి ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారి పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అంబులెన్స్ అందుబాటులో పెట్టాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సమావేశం వద్ద ఫైర్ ఇంజన్ అందుబాటులో పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసి ప్రారంభించే కార్యక్రమ ఇంటి స్థలాలు, హెలిపాడ్, బహిరంగ సభా వేదిక, రెవెన్యూ సదస్సులు జరిగే సభ వేదిక, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి సహాయ కేంద్రం వంటివి పరిశీలించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.రాధాబాయ్ , తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, ఈఈ ఆర్ & బీ వెంకట రమణయ్య, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు పరిష్కరించాలి



మెట్ పల్లి ప్రతినిధి మే 15 (ప్రజా కలం) పట్టణంలోని 7వ వార్డు హనుమాన్ నగర్ 3వ వీధిలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం నాడు ఏడో వాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ కమిషనర్ కు ఒక వినతి పత్రం అందించారు.సి.సి. రోడ్లు తొలగించబడ్డాయని,మిషన్ భగీరథ పైపులు, రోడ్ల నుండి తొలగించబడ్డాయని, కొత్త సిమెంట్ పైపులు తొలగించబడ్డాయని వాటి స్థానంలో కొత్తవి వేయాలని మెట్ పల్లి 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అబ్దుల్ జాకీర్ మున్సిపల్ కమీషనర్ ను కలిసి వినతిపత్రం అందించారు. దీనికి మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జాకీర్, ఖయ్యూం, నిసార్, ఆసిఫ్, సైఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలు పొంగి ప్రవహించకుండా పూడికతీత పనులు

### - మెట్ పల్లి మున్సిపల్ టీ కమిషనర్ మోహన్



మెట్ పల్లి ప్రతినిధి మే 15 (ప్రజా కలం)కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి వర్షాకాలం సీజన్లో వాటర్ కాలువల నుండి పొంగి ప్రవహిస్తాయని తద్వారా పట్టణ ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని పనులు చేపట్టడం జరుగుతుందని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు.మున్సిపల్ కమిషనర్ మోహన్ రాబోయే వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన ముందస్తుగా మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని చిన్న కాల్వల నుండి వచ్చే మురికి నీరు మెయిన్ డ్రైనేజ్ లో కలుస్తున్నందున ముందస్తుగా జెసిబి ద్వారా మెయిన్ డ్రైనేజ్ పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. అంతేకాకుండా ట్రాక్టర్ల ద్వారా వెంటనే చెత్తను లిఫ్ట్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి నుంచి వెలువడే చెత్తను మురికి కాలువలో వేయకుండా ఆటోలకు ఇవ్వాలని, ప్రజలు సహకరిస్తేనే మెట్ పల్లి పట్టణం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,నిజాం, అశోక్, నరేష్, పాల్గొన్నారు.

## ఘనంగా మమతా రెడ్డి జన్మదిన వేడుకలు



పెద్దపల్లి,మే15: (ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ దాసరి మమతా–ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలోని వారి నివాసంలో బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణ మరియు మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఈ వేడుకకు హాజరై మమతా–ప్రశాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.వారితో కలిసి కేక్ కట్ చేసి,అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మమతా రెడ్డి ఉన్నత రాజకీయ పదవులు అధిరోహించి ప్రజలకు మరింతగా సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దాసరి ప్రశాంత్ రెడ్డి,పెద్దపల్లి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కోయడ సతీష్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు లైసెట్టి బిక్షపతి,పెంచాల శ్రీధర్,పెద్ది వెంకటేష్,నాంసాని సరేష్ బాబు, వెన్నం రవీందర్,పల్లె మధు,బొడ్డుపల్లి రామ్మూర్తి,దాసరి శ్రీనివాస్,రేవల్లి స్వామి,లవన్ కుమార్,కనుకుర్తి కార్తీక్,ప్రేమ్ కుమార్,శ్రీనివాస్,బొంకూరి అఖిల్,రామగిరి చంద్రమౌళి, జావిద్,ఫహీం,ఆదిల్, ఖాదర్,రఫీక్, లక్ష్మణ్ గౌడ్,మనోజ్ కుమార్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నమనేని శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసిన మార్త శివకుమార్

మెట్ పల్లి (కోరుట్ల) ప్రతినిధి మే 15 (ప్రజా కలం) హైదరాబాదులో నివాసం ఉంటున్న సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావుని తన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోణార్క్ సెల్ పాయింట్ అధినేత రాష్ట్ర బీసీ సంఘం నాయకులు శివకుమార్.




# పట్టణ అభివృద్ధికి పెద్దపీట

## - రూ. 43.30 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం



పెద్దపల్లి,మే15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పట్టణ రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.ఇందులో భాగంగా, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గురువారం ఏకంగా రూ.43.30 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు లాంఛనంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు.ముఖ్యంగా ఐటీఐ మైదానంలో రూ.6.30 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం,మరో రూ.10 లక్షలతో మురుగునీటి కాలువల వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. అంతేకాకుండా,పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.14 లక్షలతో ప్రజలకు అందుబాటులో ఉండేలా అత్యాధునిక టాయిలెట్ సముదాయాన్ని నిర్మించనున్నారు.ఆహ్లాదకరమైన సాయంత్రాలు గడిపేందుకు ప్రజలు తరలివచ్చే ఎల్లమ్మ గుండమ్మ చెరువు ట్యాంక్ బండ్‌పై కూడా ఇదే ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.13 లక్షలతో మరో పబ్లిక్ టాయిలెట్‌ను ఏర్పాటు చేయనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఐటీఐ మైదానం కేవలం శిక్షణ కేంద్రంగానే కాకుండా పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశంగా మారాలనే ఉద్దేశంతో కాంపౌండ్ వాల్,సీసీ డ్రైనేజీతో పాటు వాకర్స్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు ప్రత్యేక వాకింగ్ ట్రాక్, రాత్రి వేళల్లో వెలుతురు కోసం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.నిత్యం వందలాది మంది వచ్చే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పరిశుభ్రమైన టాయిలెట్లు ఎంతో అవసరమని గుర్తించి వీటి నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు.ట్యాంక్ బండ్‌పై పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం పర్యాటకులకు,స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి నిరంతరం నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా,ఐటీఐ ప్రాంగణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ త్వరలోనే ప్రారంభోత్సవం జరుపుకోనుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు పెద్ద దిక్కు వినోదన్న

## - పేద కుటుంబాలకు అండగా విజన్న యువసేన

పెద్దపల్లి,మే15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ,విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోదన్న పెద్దన్న పాత్ర పోషిస్తున్నారు.తాజాగా,ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన తిప్పారపు సరళ కుమార్తె రాజేశ్వరి వివాహానికి విజ్జన్న యువసేన తరపున ఒక క్వింటా



బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్నపై ఉన్న అభిమానంతో నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని సహాయ కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్ల రామ్,పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పారపు ప్రభాకర్,కర్ర శ్రీధర్,కంకర కుమారస్వామి,ఉప్పుల ప్రశాంత్,తిప్పారపు అభిలాష్,చేల్పూరి ఐలయ్య,ప్రశాంత్,మణి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ లో అస్తవ్యస్త నిర్వహణ

### - రైతులపాలిట శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం - తడిసిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి
### - మొక్కజొన్న,మామిడి రైతులను ఆదుకోవాలి - అధికారుల తీరుపై మండిపడ్డ బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల



పెద్దపల్లి,మే15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపాలిట శాపంగా మారిందని,అన్నదాతలు తిరిగి రోడ్డెక్కి ఆందోళనలు చేసే పరిస్తితికి తీసుకువచ్చిందని భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్దపల్లి జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెటుయార్డులో అకాలవర్షాలకు తడిసిన ధాన్యాన్ని గురువారం పరిశీలించిన గుజ్జుల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ మార్కెటుయార్డు నిర్వహణ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఇష్టానుసారంగా కాంక్రీటు నిర్మాణపనులు చేయడం వల్ల వర్షపు నీరు నిలిచి ధాన్యం పెద్దమొత్తంలో నాశనం అయ్యిందన్నారు.ధాన్యాన్ని నిలివచేసే ప్లాట్ ఫాములను అడ్డదిడ్డంగా నిర్మించడాన్ని తప్పుబట్టారు.ఫ్లాట్ ఫాములను నిర్మించిన కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అధికారులు వెంటనే స్పందించి మార్కెటుయార్డుతో పాటు జిల్లాలోని కొనుగోలు సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని తూకంపెట్టి కొనుగోలు చేసి,రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో జిల్లా కలెక్టరు చొరవ చూపాలని సూచించారు.అదేవిధంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న, మామిడి రైతుల వివరాలను సేకరించి వారికి సైతం నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని మొక్కజొన్న, మామిడిరైతుల వివరాలను ప్రభుత్వానికి అందించాలని అధికారులకు తెలిపారు.రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు.ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి,ఠాకూర్ రాంసింగ్,పల్లె సదానందం,పర్శ సమ్మయ్య,జంగ చక్రధరరెడ్డి,గనవేన రాజేందర్,బెజ్జంకి దిలీప్ కుమార్,శివంగారి సతీష్,పెండ్యాల కుమార్,వోరమనోహర్,చాతరాజు రమేష్,రాజం కొమురయ్య,మేరుగు రవీందర్,ఎండి ఫహీం,చాతరాజు నరేష్,పిట్ట భాస్కర్,అభి,రేవెల్లి సందీప్,తూడి రవీందర్,కోల హిమగిరి,బొడ్డు మల్లయ్య,వేల్పుల వెంకటేష్,దూలం సతీష్ తదితరులు ఉన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

కాల్వశ్రీరాంపూర్,మే15:(ప్రజాకలం ప్రతినిధి)కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలోని ఎదులపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 6మందిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు.పేకాట ఆడుతున్నారని విశ్వసనియ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై వెంకటేష్ సిబ్బందితో కలిసి బుధవారం సాయంత్రం దాడులు నిర్వహించారు.దాడిలో పేకాట ఆడుతున్న ఆరు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.1,28,780 నగదు 05 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు నిందితులైన మంచిర్యాలకు చెందిన పుప్పాల రవి,మందమరి కి చెందిన మారేపల్లి సతీష్,గాజు గంగాధర్, వరంగల్ లోని శంభునిపేటకు చెందిన ఎండి జావిద్,రాపాని శ్రీనివాస్,పెద్దపల్లి జిల్లా రంగాపూర్ గ్రామానికి చెందిన పిడుగు రమేష్ ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు.ఈ దాడులలో ఎస్సై తో పాటు పోలీసు సిబ్బంది శ్రీశైలం,లక్ష్మీరాజం,సదానందం, అశోక్,మునీర్ పాషా లు పాల్గొన్నారు.



ప్రజాకలం

శుక్రవారం, మే 16, 2025

## ట్రంప్ మధ్యవర్తిత్వం క్రెడిట్

భారతదేశం, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఘనతను అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ తీసుకుంటున్నారు.అమెరికాతో వాణిజ్యం కారణంగానే ఇరుదేశాలు కాల్పుల విరమణ చేశాయని ఆయన ఇప్పుడు కొత్త వాదన చేస్తున్నారు.అయితే ,పాకిస్తాన్‌తో సంఘర్షణ సమయంలో అమెరికాతో జరిపిన చర్చలలో వాణిజ్యం గురించిన ప్రస్తావన రాలేదు.కాల్పుల విరమణకు సంబంధించి ఇండియా ఇప్పటివరకు ఇచ్చిన సమాచారంలో ఎక్కడా అమెరికా పేరు చెప్పలేదు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది పౌరులు మరణించిన తరువాత భారతదేశం, పాకిస్తాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి.ఈ దాడుల తర్వాత, భారతదేశం పాకిస్తాన్‌తో అన్నిరకాల వాణిజ్యాన్ని నిషేధించింది.అయితే భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణను ఆదివారం సాయంత్రం సోషల్ మీడియాలో తొలుత ప్రకటించింది అమెరికా అధ్యక్షుడే. దీనితో పాటు, మరుసటి రోజు సోమవారం, రెండు దేశాల సరిహద్దుల్లో శాంతిని నెలకొనడాన్ని ఆయన ప్రశంసించారు.డోనల్డ్ ట్రంప్ ప్రతిరోజూ కొత్త వాదనలు చేస్తున్నారు. సోమవారం వైట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో.. కాల్పుల విరమణ కోసం భారత్, పాకిస్తాన్‌లపై ఒత్తిడి తెచ్చానని, ఇది జరగకపోతే, రెండు దేశాలతో వాణిజ్యాన్ని ముగిస్తానని పేర్కొన్నట్లుగా ట్రంప్ తెలిపారు.వాణిజ్యం కారణంగా ఈ ఘర్షణను ముగించడానికి భారతదేశం, పాకిస్తాన్ అంగీకరించాయని ఆయన పేర్కొన్నారు.చాలా ప్రమాదకరమైన అణ్వాయుధాలు కలిగిన రెండు దేశాల మధ్యన పూర్తి కాల్పుల విరమణ తీసుకురావడానికి నా పరిపాలన సహాయపడింది" అని డోనల్డ్ ట్రంప్ అన్నారు. "మేం వారికి ఎంతో సాయం చేశాం. వాణిజ్యంలోనూ సాయపడ్డాం."మీతో చాలా వ్యాపారం చేయబోతున్నామని చెప్పాను. దీన్ని వెంటనే ఆపండి, మీరు దీన్ని ఆపేస్తే వ్యాపారం జరుగుతుంది. మీరు దీన్ని ఆపకపోతే మేం మీతో ఎలాంటి వ్యాపారం చేయబోం" అని చెప్పానని ట్రంప్ తెలిపారు.వారు ఇది అనేక కారణాల వల్ల చేసి ఉండొచ్చు, కానీ వాణిజ్యమే అతి పెద్ద కారణం" అని ఆయన చెప్పారు.పాకిస్తాన్,భారత్‌లతో వేం చాలా వ్యాపారం చేయబోతున్నాం. ప్రస్తుతం భారతదేశంతో చర్చలు జరుపుతున్నాం. త్వరలో పాకిస్తాన్‌తోనూ చర్చలు జరుపుతాం. మేం అణు యుద్ధాన్ని నివారించామనుకుంటున్నాను." అని డోనల్డ్ ట్రంప్ తెలిపారు.రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, డోనల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత చైనా, భారతదేశం సహా అనేక దేశాలపై సుంకాలను విధించారు. ఆ తరువాత ఈ సుంకాలను అమలు చేయడానికి గడువు పొడిగించారు.కాల్పుల విరమణను అంగీకరించడంలో వాణిజ్యం ప్రముఖపాత్ర పోషించిందన్న ట్రంప్ వాదనపై భారత్ ఇంకా అధికారికంగా స్పందించలేదు.పాకిస్తాన్‌తో ఘర్షణ సమయంలో అమెరికా ప్రతినిధులతో భారతదేశం జరిపిన చర్చలన్నింటిలో ఎక్కడా వాణిజ్యం లేదా వ్యాపారం గురించి ప్రస్తావించలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.మే 6-7 తేదీల మధ్యరాత్రి పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌పై భారతదేశం దాడి చేసిన తర్వాత అమెరికాతో వివిధ స్థాయిలలో చర్చలు జరిగాయని" విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.మే 8న, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి ఎస్.జైశంకర్‌తో మాట్లాడారు.మే 9న, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడారు.మే 10 ఆదివారం , అమెరికా విదేశాంగ మంత్రి రూబియో మొదట పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌తో, తరువాత భారత జాతీయ భద్రతా సలహాదారుతో మాట్లాడారు.ఈ చర్చలన్నింటిలోనూ వాణిజ్యానికి సంబంధించి ఎటువంటి చర్చ జరగలేదని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.ఈ సంభాషణ తర్వాతే అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ గురించి తెలియజేశారు.సోమవారం రాత్రి 8 గంటలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగంలో, పాకిస్తాన్ సైనిక, 'ఉగ్రవాద స్థావరాలపై' చర్య తీసుకోవడాన్ని వాయిదా వేశామని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాదం కొనసాగుతున్నంత కాలం పాకిస్తాన్‌తో చర్చలు జరపలేమని, పాకిస్తాన్‌తో వాణిజ్యం చేయలేమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా స్పష్టం చేశారుఅమెరికా అధ్యక్షుడైన తర్వాత, డోనల్డ్ ట్రంప్ ఇతర దేశాలపై పరస్పర సుంకాలను నిరంతరం ప్రకటించారు. ట్రంప్ సుంకాల యుద్ధంలో ఓ కీలక క్షణం సోమవారం ఆయన చైనాతో వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించడం ద్వారా వచ్చింది.అమెరికా కూడా భారతదేశంతో చర్చలు జరుపుతోంది, దీనిని డోనల్డ్ ట్రంప్ కూడా ప్రస్తావించారు. భారతదేశంపై 26 శాతంసుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు.భారతదేశందీనికి ప్రతిగా ఎటువంటి సుంకం విధించలేదు. బదులుగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అంశంపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో చర్చించామని చెప్పారు.భారతదేశం అమెరికాకు మందులు, ఆటో కాంపోనెంట్స్, దుస్తులు వంటివి ఎగుమతి చేస్తుంది.ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, సైనిక పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది.భారతదేశానికి అమెరికా ఐదవ అతిపెద్ద ముడి చమురు, ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్) సరఫరాదారు. 2030 నాటికి దేశంలో సహజ వాయువు వినియోగ వాటాను 6.3 శాతం నుంచి 15 శాతానికి పెంచాలని భారత ప్రభుత్వం కోరుకుంటోంది.అమెరికా భారతదేశానికి చేసే ఎగుమతులకంటే.. భారతదేశం నుంచి చేసుకునే దిగుమతులు ఎక్కువ.2023 సంవత్సరంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 190.08 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉంది. ఇందులో సేవారంగం వాటా 66.19 బిలియన్ డాలర్లు.ఇందులో భారత్ 83.77 బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేయగా, 40.12 బిలియన్ డాలర్ల వస్తువులను దిగుమతి చేసుకుంది. అంటే అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య దిగుమతి లోటు 43.65 బిలియన్ డాలర్లు.అమెరికా భారతదేశం మధ్య 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్, అమెరికా కోరుకుంటున్నాయి.అమెరికా విధించిన టారిఫ్‌ల కారణంగా సుమారు 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుందని కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. టారిఫ్‌ల విషయంలో అమెరికా అనుసరిస్తున్న విధానాన్ని గతంలోనే భారత్ తప్పుబట్టింది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై భారీగా టారిఫ్‌లు విధించారు. ముడి ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ రంగంపై ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం పడనుంది. ఈ నేపథ్యంలోనే ఈ విషయాన్ని డబ్ల్యూటీవో వద్ద భారత్ గట్టిగా లేవనెత్తడంతో.. రెండు దేశాల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

## బొడ్రాయి ఉత్సవాల ప్రతిష్ఠాపనకు భూమి పూజ



మంగపేట మే15 (ప్రజా కలం ప్రతినిధి) మంగపేట మండలంలోని చెరుపల్లి(కొత్తపేట) గ్రామదేవతల (బొడ్రాయి) ప్రతిష్టాపన ఉత్సవాలు వైభవంగా ప్రారంభ అయ్యాయి.జూన్ 2 నుండి 6 వరకు నిర్వహిస్తున్న గ్రామ దేవత(బొడ్రాయి) ప్రతిష్టాపన వేడుకలలో భాగంగా గురువారం వేదబ్రాహ్మణులచేతుల మీదుగా భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య గణపతి పూజతో ఆరంభించి వైభవోత్సేకంగా భూమి పూజ చేశారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# కుల ప్రగతికి అర్హులైన నాయకత్వం కీలకం

- జనగణనలో 'పటేల్' అని నమోదు చేసుకోవాలి - ముకాస తాజా మాజీ అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్

- ఆగస్టు 30..31న అమెరికాలో గ్లోబల్ మహాసభ - గ్లోబల్ మహాసభ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ముకాస నాయకులు



పెద్దపల్లి,మే15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మున్నూరు కాపులు అర్హులైన నాయకులను ఎన్నుకుంటేనే కుల ప్రగతి సాధ్యమని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు.మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో,పెద్దపల్లి మున్నూరు కాపు సంఘం నాయకులు గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ కొండ దేవయ్య పటేల్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది మున్నూరు కాపులు ఉన్నారని,అయితే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో 13 లక్షల మంది,అంటే 3.5 శాతంతో ఐదో స్థానంలో వెనుకబడిపోయినట్లు సర్వేలో తేలిందని తెలిపారు.రాష్ట్రంలోని 33 జిల్లాల్లో గ్రామ అధ్యక్షులతో కలిసి కులాన్ని చైతన్యవంతం చేసేందుకు గాను,రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణనలో పెద్దపల్లి జిల్లాలోని కుల బంధువులందరూ తమ పేర్ల పక్కన మున్నూరు కాపు పటేల్ అని నమోదు చేసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ హయాంలో పది సంవత్సరాలు,కాంగ్రెస్ పార్టీ హయాంలో రెండు సంవత్సరాలు కలిపి మొత్తం 12 సంవత్సరాల బడ్జెట్ సుమారు 25 లక్షల కోట్ల రూపాయలుగా ఉందని,బీసీ కులస్తులందరికీ కొంత పథకాల రూపంలో న్యాయం జరిగినా,మున్నూరు కాపులకు మాత్రం ఒక్క రూపాయి కూడా దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మున్నూరు కాపు కుల పెద్దలు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్నా కూడా మున్నూరు కాపుల కోసం కృషి చేయలేదని, రాష్ట్రంలోని మున్నూరు కాపులందరూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడ్డాక మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో మున్నూరు కాపుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలని,రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు బాల బాలబాలికల వసతి గృహం నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు.గత రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన కోకాపేటలోని భూముల్లో వివిధ కుల సంఘాలు భవనాలను నిర్మించుకున్నాయని,తమకు కేటాయించిన భూమి లోతట్టు ప్రాంతంలో ఉండటం వల్ల నిర్మించుకోలేకపోయామని వాపోయారు.గత ప్రభుత్వం కేటాయించిన ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు కాక మున్నూరు కాపుల అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే కులం, ఒకే సంఘం నినాదంతో ఎర్పడిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ మే 5తో మూడు సంవత్సరాల పదవీకాలం ముగిసినందున,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికలను తిరిగి నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లోని ప్రతి గ్రామంలోని సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు ఓటు హక్కును కల్పించి,వారి ద్వారా రాష్ట్ర కమిటీని ఎన్నుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక అడ్ హాక్ కమిటీని నియమించుకుని ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు.రాష్ట్ర ఎన్నికల నిర్వహణ స్థానిక నియోజకవర్గాల్లోనే ఓటు వేసే విధంగా సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.అనంతరం గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభ ఆహ్వాన పత్రికను మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులతో కలిసి కొండ దేవయ్య ఆవిష్కరించారు.ఆగస్టు 30, 31న అమెరికాలోని వాషింగ్టన్‌లో జరగనున్న గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ మహాసభను మున్నూరు కాపులు విజయవంతం చేయాలని దేవయ్య పిలుపునిచ్చారు.ఈ మహాసభ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులను ఒక వేదికపైకి తీసుకురావడానికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అమెరికా మహాసభకు వెళ్లేందుకు పాస్‌పోర్ట్ కలిగిన మున్నూరు కాపు సభ్యులకు ఆహ్వాన పత్రికలను అందజేస్తామని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని మున్నూరు కాపు సభ్యులు ఆహ్వాన పత్రికల కోసం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట రాజేష్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర తాజా మాజీ ఉపాధ్యక్షులు పెంట రాజేష్,పెద్దపల్లి జిల్లా నాయకులు తూముల శ్రీనివాస్ పటేల్,కోప్పుల మహేష్ పటేల్, కందుకూరి అంజయ్య పటేల్,దండ వెంకటేశ్వర్లు,దొడ్ల దేవేందర్ పటేల్,సాయి పటేల్ బైరెడ్డి సాగర్,ఆకుల సాంబ,జొన్నల రవి,ఆకుల రాజేందర్,అడప లక్ష్మణ్,బట్టు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపిడిఓ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సుల్తానాబాద్,మే15:(ప్రజాకలం ప్రతినిధి)ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని,ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ల సంఖ్య పెరగాలని అన్నారు.జనరల్ వార్డ్ ,ఓపి రూము,మాతా శిశు వార్డు తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణి స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లకు,రాజీవ్ యువ వికాసం పథకానికి లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా జరగాలని,లబ్ధిదారుల వివరాలను త్వరగా కలెక్టరేట్ కు సమర్పించాలని ఆదేశించారు. అనంతరం సుల్తానాబాద్ పట్టణం లోని డంపింగ్ యార్డ్ ను కలెక్టర్ పరిశీలించారు.పట్టణ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో మరోచోట డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి,ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు,సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నియజ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీ పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,మే15:(ప్రజాకలం ప్రతినిధి)ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ హబ్,ఆయుర్వేద హోమియో సెంటర్, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్,మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెంటల్ సెంటర్,కంటి విభాగం,గర్భిణీ మహిళల వార్డు,ల్యాబ్,ఆరోగ్య మహిళా కౌంటర్ ల,2డి ఎకో రూం,వివిధ ఓపి రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,డయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా జరగాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని,దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు.మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. ఆసుపత్రిలో రోగులు,వారి సహాయకులు కూర్చునే విధంగా అధికంగా కుర్చీలు వేయాలని,ఓపి రూమ్ వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులు వీక్షించేందుకు వీలుగా 2,3 ప్రదేశాలలో టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.నూతనంగా ఆసుపత్రికి వచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- ఎండపల్లి మండల అధ్యక్షులు రాయంచు సదాశివ్



ఎండపల్లి, మే 15 : ( ప్రజా కలం ప్రతనిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. అధ్యక్షులు గా రాయంచు సదాశివ్, ప్రధాన కార్యదర్శి, పెసరు స్వామి, ఉపాధ్యక్షులు గా సముద్రాల రమేష్ గుప్త, రాయంచు విజయ,కార్యనిర్వాహక కార్యదర్శిగా గరువందుల మల్లేశం గోల్లే రాజయ్య, పెసరు కవిత పెసరు రాజయ్య, మడప సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా పెద్దపెల్లి సత్యనారాయణ అక్కపాక తిరుపతి,.ఓరుగంటి భార్గవ్ రాం, బత్తుల ప్రదీప్, బానోతు రాజేష్ లు పాల్గొనడం జరిగినది రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీని ధరంపురి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీనిబలోపేతం చేస్తామని కూడా ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు.

## సౌదీ నుండి స్వగ్రామం చేరిన మృతదేహం

- గత నెల సౌదీ యాక్సిడెంట్ లో మృతి చెందిన బూట్ల రాజేందర్

- డెడ్ బాడీ వెంట వచ్చిన గోనె మహేందర్ రెడ్డి

ఎండపల్లి, మే 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ గత నేల సౌదీ యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది. ఇందుకు అన్ని విధముల సహకరించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి ఆదేశాల మేరకు ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి దహన సంస్కరణం లో పాల్గొని వాళ్ళ కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రభుత్వం తరఫున ఎన్ఆర్ఐ పాలసీ ద్వారా వచ్చే ఐదు లక్షల రూపాయలు ఇప్పిస్తామని వారి కుటుంబానికి తెలపడం జరిగింది డెడ్ బాడీ వెంబడి ఉండి వారికి సహకరించిన గోనె మహేందర్ రెడ్డి కి ప్రభుత్వ విప్ కు బూట్ల రాజేందర్ కుటుంబ సభ్యులు ధన్యావాదములు తెలిపారు. దహన సంస్కార కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డీ, డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శుక్రవారం, మే 16, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## పలు పనులను పరిశీలించిన ఇంచార్జ్ కమిషనర్..



గోదావరిఖని, మే 15: (ప్రజా కలం ప్రతినిధి)రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ గురువారం నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి పలు సమస్యలు, అభివృద్ధి పనులు పరిశీలించారు. రామగుండం పట్టణ ప్రదాన రహదారి లో తరచుగా నీళ్ళు నిలిచిపోతున్న ఉపరితల కాలువను పరిశీలించారు. ఈ కాలువ స్థానంలో మాస్టర్ ప్లాన్ కు లోబడి కొత్త కాలువ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు . ప్రక్కన నివాసితుల సౌకర్యార్థం వేరుగా భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. రామగుండం లో నిరుపయోగంగా ఉన్న సీనియర్ సిటిజన్ హాల్ భవనం పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేసి దాన్ని ఉపయోగంలోకి తీసుకురావల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం , మల్కాపూర్ లలో సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. అవసరానికి తగ్గట్లుగా అప్ గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవేందర్, ఎ ఇ మౌనిక, నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ప్రస్తుత సంవత్సరం మరో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ విస్తరించాలి**

**- సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో 1500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ విస్తరణ పూర్తి కావాలి**

**- ప్రతి క్లస్టర్ పరిధిలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ - ఆయిల్ ఫామ్ సాగు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,మే15:(ప్రజాకలం ప్రతినిధి) ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ లక్ష్యాల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆయిల్ ఫామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని,4 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు.క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 1300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు రైతులను గుర్తించామని,750 ఎకరాల రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలకు సంబంధించిన డీడీలు కూడా చెల్లించారని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని,ఆ రైతుల పోలాలో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని,రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి చర్యలు చేపట్టాలని అన్నారు.సెప్టెంబర్ నెలాఖరు వరకు జిల్లాలో 1500 ఎకరాలలో ఆయిల్ సాగు విస్తరణ జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు,మొక్కలు,డ్రిప్,అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ,ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,ఆయిల్ పామ్ కంపెనీ సీఈఓశేషు,తదితరులు పాల్గొన్నారు.

**భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ఎలిగేడు,మే15:(ప్రజాకలం ప్రతినిధి)పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎలిగేడు మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయం సందర్శించి సదస్సుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు.మనకు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు సంబంధిత నోటీసులు జారీ చేయాలని అన్నారు.భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తాహాసిల్దార్ యాకన్న,డిప్యూటీ తాసిల్దార్ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు లో మహా అన్నదాన కార్యక్రమం




మంగపేట మే 15 (ప్రజా కలం ప్రతినిధి)

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం గుట్టపై వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో, కమలాపురం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దీనికి ఈకార్యక్రమంలో సుమారు 5వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మెన్ యర్రంగారి సురేష్, డైరెక్టర్లు వేమా రవి, మండవ రామకృష్ణ, గ్రామస్తులు నల్లూరి పద్మారావు వేమా పద్మారావు,, వేమా సురేష్, సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, సుంకర రంగరామ కృష్ణ, బండారు వెంకటేశ్వర్లు, కోరుకొప్పుల రాంబాబు, గద్దె బాబీ, పంజాల శేఖర్,విరగని సాయిరాం, కోలగాని పుల్లయ్య, బెరెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికుల పూరి గుడిసె దగ్ధం

**- సంఘటన స్థలాన్ని నాయకులతో కలిసి పరిశీలించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**

**- బాధిత కుటుంబాలను ఆదుకుంటాం**



కాల్వ శ్రీరాంపూర్,మే15:(ప్రజాకలం ప్రతినిధి)వివిధ సంఘటనల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని,ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను వారికి వర్తింపజేస్తామని కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ నాయకులు గోపగాని సారయ్య గౌడ్ తెలిపారు.గురువారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామంలో సిఐటియుసి హమాలి కార్మికుల పూరి గుడిసె ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమవడంతో వారికి నిలువ నీడలేని పరిస్థితి ఎదురైంది.ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ గురువారం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.జరిగిన సంఘటన గురించి విచారించారు.బాధితులను ఓదార్చారు.బాధితులకు తన వంతు సహాయ,సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రానికి వెళ్లి,తొందరగా వడ్ల కాంటాలు పెట్టించాలని,రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన హమాలీ కార్మికులను కోరారు.కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ రామిడి తిరుపరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గాజనవేన సదయ్య,మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్,మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,హమాలీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.


## టీడీపీ మండల అధ్యక్షునిగా తూండ్ల రాజయ్య

పెద్దపల్లి,మే 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) కాల్వశ్రీరాంపూర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా తూండ్ల రాజయ్యను నియమిస్తూ జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి గురువారం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన రాజయ్యకు నియామక పత్రాన్ని అందజేసి,మండలంలో పార్టీని బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు.నూతన మండల అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తూండ్ల రాజయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించినందుకు జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతికి,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ప్రతీ గ్రామంలో తెలుగుదేశం పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.పార్టీ శ్రేణులు,అభిమానుల సహకారంతో పార్టీని ముందుకు నడిపిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు కోల కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి దుబాయ్ వారధి ఆర్థిక సహాయం

రాయికల్ మే 15 (ప్రజా కలం ప్రతినిధి)రాయికల్ మండల్ రామాజీపేట్ గ్రామంలో గుర్రం వెంకట నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా ఆ విషయాన్ని తెలుసుకొని దుబాయ్ వారధి సంఘం 18500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబ సభ్యులు దుబాయ్ వారధి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దశమందం వెంకటేశ్వర్లు వాసరి రవి మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరి నరేందర్ దుబాయ్ వారధి సభ్యులు పల్లికొండ రాజు, గోపి, నరేష్, దుబాయ్ వారధి సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## సరస్వతి పుష్కరాల లో సీఎం మంత్రుల తో ప్రభుత్వ విప్

**- స్నానాల కార్యక్రమం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



ఎండపల్లి, మే 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

సరస్వతి పుష్కరాల సందర్భంగా భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రం లోని త్రివేణి సంఘమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గారి తో కలిసి సరస్వతి పుష్కరాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ పుష్కరాల కార్యక్రమం లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని త్రివేణి సంఘం లో స్నానాలు చేయడం ఎంత అదృష్టమని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

# కాళేశ్వరంలో ఘనంగా సరస్వతీ పుష్కరాలు

**- సీఎం,మంత్రులతో కలిసి పుణ్యస్నానమాచరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే**

పెద్దపల్లి,మే15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)


దక్షిణ అరణ్య క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని పవిత్ర త్రివేణి సంగమం వద్ద జరుగుతున్న సరస్వతీ పుష్కర మహోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.ఈ పవిత్ర కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన పుష్కర స్నానమాచరించారు.పుణ్యస్నానానికి ముందు,ఎమ్మెల్యే విజయరమణారావు, సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు కలిసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేదపండితులు మంత్రోచ్ఛారణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. పుష్కర స్నానం ఆచరించడానికి తరలివచ్చిన భక్తులతో త్రివేణి సంగమం కిక్కిరిసిపోయింది.భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ సరస్వతీ పుష్కరాలు అత్యంత పవిత్రమైనవని,ఈ పవిత్ర సమయంలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకోవడం,త్రివేణి సంగమంలో స్నానమాచరించడం తన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భక్తులందరికీ ఈ పుష్కరాలు శుభాలు కలిగించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, అధికారులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి..

మల్లాపూర్ మే 15 ( ప్రజా కలం ప్రతినిధి)

రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పని సరి అని వ్యవసాయ అధికారిని లావణ్య అన్నారు. ఈ మేరకు మండలం లోని ముత్యంపేట గ్రామంలో రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి లావణ్య మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగింది అని భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని ఈ క్రమంలో తమ పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు నెంబరు ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబరు అందజేయాల్సి ఉంటుంది అని అన్నారు. ఈ మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలు రావడం జరుగుతుంది ఈ వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందించినట్లయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్య అందజేయబడుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి ఈ విశిష్ట సంఖ్య



ఎంతో కీలకం కానుంది కావున రైతులు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందడానికి పైన పేర్కొన్నటువంటి వివరాలు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలకు మాత్రమే ఉపయోగపడుతుంది ముఖ్యంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాల అమలులో ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా అవసరం ముఖ్యంగా వచ్చే 20 విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనిల్ రైతులు దౌడే తిరుపతి, వాకిటి రంజిత్, బిరుకుల రాజ%శీ% తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేయండి..

**- రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ జె. అరుణశ్రీ**




గోదావరిఖని, మే 15 : (ప్రజా కలం ప్రతినిధి)

ఎలాంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా రామగుండం నగరపాలక సంస్థ అన్ని సేవలు అందిస్తున్నదని అదనపు కలెక్టర్, ఇంచార్జ్ కమిషనర్ జె. అరుణ శ్రీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిర్ణీత వ్యవధిలోనే ఫిర్యాదుల పరిష్కారం, ధృవీకరణ పత్రాల జారీ తదితర అన్ని రకాల సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది నిజాయితీ గా, సమర్ధవంతంగా సేవలందిస్తున్నప్పటికీ ఏమైనా లోపాలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 , మొబైల్ నెంబర్ 9440446106 అందరికీ తెలిసేలా తన ఆదేశాల మేరకు కార్యాలయం లో పలు చోట్ల నగర పాలక సంస్థ ఆద్వర్యంలోనే బోర్డులు ఏర్పాటు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. నగర పౌరులకు సుపరిపాలన పాలన అందించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## మున్సిపల్ సీనియర్ నాయకుడు మంథని లింగయ్య మృతి..

**- నివాళులు అర్పించిన ఏఐటియుసి నాయకులు**

గోదావరిఖని, మే 15 :(ప్రజా కలం ప్రతినిధి) రామగుండం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు మంథని లింగయ్య అకాల మరణం విషయం తెలిసి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ లు గురువారం అతని ఇంటికి వెళ్ళి పార్థీవ దేహం పై అరుణ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లింగయ్య చనిపోవడం కార్మిక వర్గానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున లింగయ్య మృతి పట్ల జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రొడ్డ శంకర్, ఆర్.రాజేందర్, స్వరూప, సదయ్య, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు

గజ్వేల్: 15 మే 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎత్తుచూపుతూ మార్కెట్ సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మర్కంటి ఏగొండ లు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి వాతావరణ శాఖ భారీ వర్షాలు ఉన్నాయని సూచనలు మార్కెట్ యార్డ్ పాలకవర్గానికి, మరియు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ నుండి కూడా ఎలాంటి ముందస్తుగా రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం పూర్తిగా విఫలమైన గజ్వేల్ మార్కెట్ యార్డ్ యాజమాన్యం మార్కెట్ యార్డులో జల్లి మిషన్లు నాలుగు ఉంటే రెండు మాత్రమే నడుస్తున్నాయి మిగతా రెండు బ్రేక్ డౌన్ లో ఉన్నాయి ఆ రెండింటి కూడా ఎలక్ట్రికల్ ప్లక్స్ చెడిపోవడం వల్ల రైతులు జల్లి పట్టడంలో తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారు రైతులకు గన్ని బ్యాగు అందించడంలో ట్రక్ షీట్స్ రైతులకు కల్పించాల్సిన ఫెసిలిటీ కూడా నామ మాత్రంగానే ఉన్నాయి

మార్కెట్ యార్డ్ లో ధాన్యం త్వరితగతిన షిప్పింగ్ చేసి రైతుల వద్ద కల్లాలలో ఉన్నటువంటి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కి వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతుల పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాం గురువారం ఉదయాన ఐదు గంటలకు భారీ వర్షం కారణంగా రైతుల ధాన్యం తడిసి ముద్దయింది తడిసిన ధాన్యాన్ని కూడా ఆంక్షలు లేకుండా మొత్తం కొనుగోలు చేయాలని అదేవిధంగా రైతుకు క్వింటాలకు 500 బోనస్ గా చెల్లించాలని మరియు తాలు తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని తెలియజేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ చెప్యాలా వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్ గజ్వేల్ పట్టణ మండల ఉపాధ్యక్షులు నాయనీ సందీప్ మగ్ధారి నరసింహ మైసా విజయ్ బార్ అరవింద్, పట్టణ కార్యదర్శి కొనే రాజశేఖర్ రెడ్డి ముదిరాజ్ నాగు ముదిరాజ్ గజ్వేల్ పట్టణ కోశాధికారి హరి రామ్,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కుంకుమ రాణి భక్తమాల స్వరాజ్యలక్ష్మి , ఓబిసి మోర్చా గజ్వేల్ పట్టణ అధ్యక్షులు, దువ్వల రాజు కార్యదర్శి కార్యదర్శి కేశ బోయిన రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ రైట్ డే నిర్వహించేలా చూడాలి

## ఆల్ ఇండియా హ్యుమెన్ రైట్స్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సిరిగిరి శ్యామ్

మల్కాజిగిరి,మే 15,(ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని మరి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆల్ ఇండియా హ్యుమెన్ రైట్స్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ సిరిగిరి శ్యామ్ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ప్రతినెల సివిల్ రైట్ డే నిర్వహించేలా చూడాలని ఎవరైనా పౌర హక్కులకు భంగం కలిగించిన కుల వివక్షత చూపించిన తక్షణమైన రక్షణ కోసం ఫిర్యాదు చేసే చట్టాలపై అవగాహన కల్పించే విధంగా మరియు జాతి,మతం సంబంధం లేకుండా చట్ట ప్రకారం సమాన సామాజిక అవకాశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రజా ప్రయోజన పథకాలపై అవగాహన కల్పించే విధంగా ప్రతినెల సివిల్ రైట్ డే ని నిర్వహించేలా చూడాలని వినతి పత్రం అందజేసినట్లు శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు

# సబితా ఇంద్రారెడ్డికి లేదు

## మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, మే 15, (ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు సబితా ఇంద్రారెడ్డికి లేదని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల దేప భాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ లోని నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కి లేదు అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటి లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులు పంపిణి చేస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం దివాళా కోరుతనానికి నిదర్శనమన్నారు.మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు గారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో వందల కోట్లతో




అభివృద్ధి జరగడం. మరియు స్కిల్ యూనివర్సిటీ ఫ్యూచర్ సిటీ వంటి పనులనుమతిభ్రమించి కాంగ్రెస్ పార్టీపై అనవసర ఆరోపణలు చేసన్తూ నిందలు వేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు వీరు ఇలాగే ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో వీరికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత ప్రయాణం, విద్యుత్, గ్యాస్, అందిస్తుందని సన్నాబియ్యం పంపిణి చేస్తుండటం జిర్ణించుకొని సబితమ్మ విమర్శలు చేస్తుండన్నారు.గత 15 నెలలుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లక్షల రూపాయలను స్థానిక ఎమ్మెల్యేగా మీ చేతుల మీదుగా ప్రజలకు అందిస్తుంది కనిపించడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 56 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు, జల్ పల్లి లో ఎన్నికల ముందు వేసిన శిలాఫలకాల అభివృద్ధి ఎక్కడ ఉందన్నారు.ఎమ్మెల్యే గా ఎన్నికై నప్పటినుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం లో ఎన్ని అభివృద్ధి పనులకు సిఫారసు చేశారో తెలపాలని లేదా మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్ విసిరారు.గతంలో కాంగ్రెస్ పార్టీ వారికి అన్నీ విధాలుగా రాజకీయంగా హోదాలు కల్పించింది మర్చిపోయి, వారు ఎమ్మెల్యే గా, మంత్రిగా అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ, 2018 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో గెలిచి అధికార దాహంతో ఆనాటి %ు=ా% పార్టీలోకి వెళ్ళి మంత్రి అయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నానా ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర వారిదన్నారు.వారి నోటి నుండి కాంగ్రెస్ పార్టీ అనే పదాన్ని కూడా ఉచ్చరించే నైతిక అర్హత లేని వ్యక్తి ఎవరైనా రాష్ట్రంలో ఉన్నారంటే వారు మన స్థానిక శాసన సభ్యురాలని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు షైక్ జహంగీర్, తయ్యాబ్ దహని, సయ్యద్ అబ్దుల్ రౌఫ్, మస్నా రవికుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ, బి యాదగిరి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు...

# హెల్మెట్ అలంకరణ వస్తువు కాదు, ప్రాణాలు కాపాడే ఆయుధం

## -నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

కంటోన్మెంట్: మే 15 ప్రజాకలం ప్రతినిధి

రోడ్డు ప్రమాదాల నివారణ పై పవర్ నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగం అంతిమ ప్రయాణం అవుతుందని హెచ్చరించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు రహదారుల పై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని



సూచించారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.రోడ్డు ప్రమాదల కారణంగా అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రమాదల కారణంగా కొన్ని యొక్క కుటుంబాల్లో విషాదఛాయలు నెలకొంటున్నాయి అని వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, అది చట్టరీత్యా నేరమన్నారు.అంతే కాకుండా ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం అతి ప్రమాదకరం అని స్పష్టం చేశారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడపరాదు తెలిపారు.ఏ ఐ జీ వఇన్సూరెన్స్ లో పనిచేస్తున్న సిబ్బందికి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో దాదాపు 800 మంది సిబ్బంది టీ టీ ఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఎ. గోపాల్ రావు, డిప్యూటీ మేనేజర్ డి. సురేష్ బాబు, హీరోమోటోక్రాప్ మేనేజర్ సాదిక్, బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్, కృష్ణ,బాసిట్,శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




తల్లాడ, మే 15 (ప్రజాకలం న్యూస్):

తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో బిజెపియేతర అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న అఖిలపక్ష రైతు సంఘాలు కార్మిక సంఘాలు మహిళ సంఘాలు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెకు బిజెపి యేతర రాజకీయ పార్టీలన్నీ మద్దతు ఇచ్చాయని దేశంలో ఉన్నటువంటి 90 శాతం మంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కనపెట్టి సామ్రాజ్యవాద కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా దేశ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి కుల మతాల మధ్య చిచ్చు పెట్టి పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా తమ హక్కులను కాపాడుకోవటం కోసం సమ్మెలో పాల్గొని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు తద్వారా నరేంద్ర మోడీకి బిజెపి ప్రభుత్వానికి దేశసార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన మోడీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చలమాల విటల్ రావు టి యు సి ఐ జిల్లా నాయకులు డి శ్రీనివాసరావు షేక్ లాల్మియా రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణపు కృష్ణయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పులి కృష్ణయ్య సిఐటియు నాయకులు షేక్ మస్తాన్ చల్లా నాగేశ్వరరావు సత్తెనపల్లి నరేష్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు తాళ్ల రాణి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిర్ర లింగయ్య గుడిపల్లి కృష్ణయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్ ముచ్చింతల ఎల్లారావు చాపల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అనంత ద్వితీయ వార్షికోత్సవము

వికారాబాద్ జిల్లా మే 15(ప్రజాకలం ప్రతినిధి )

వికారాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన అనంత సాహితీ సాంస్కృతిక వేదిక రెండవ వార్షికోత్సవాన్ని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీ దోరవేటి చెన్నయ్య రచించిన అజరామరం చారిత్రక పద్య నాటక ప్రదర్శన ఉంటుంది. ముఖ్య అతిథిగా



తెలంగాణ వాగ్గేయకారులు శాసనమండలి సభ్యులు శ్రీ గోరటి వెంకన్న తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీ మామిడి హరికృష్ణ ఉస్మాని యా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసి రెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ నామోజు బాలాచారి కాళోజి అవార్డు గ్రహీత ప్రముఖ కవి డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పూర్వాచార్యులు డాక్టర్ ఎం బాగయ్య అనంత గౌరవ అధ్యక్షులు శ్రీ బి.పి నరసింహులు గుప్త అనంత సలహాదారులు శ్రీ ఈటల సమ్మన్న, శ్రీ తుల్జారాం సింగ్ శ్రీ పట్లాల అశోక్ పాల్గొంటున్నారని అనంత సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్ష కార్యదర్శులు శ్రీ బొబ్లాద్ రాఘవేంద్ర చార్యులు టి. ఆశీర్వాదం గారు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. వార్షికోత్సవం సందర్భంగా కథల పోటీ కవితల పోటీ నిర్వహించి గెలిచిన వారికి శ్రీ తుల్జారాం సింగ్ ఠాకూర్ గారి సౌజన్యంతో వారి వారి తల్లిదండ్రులు శ్రీమతి ఠాకూర్ లక్ష్మీబాయి శ్రీ శంకర్ సింగ్ గార్ల స్మారకార్థం బహుమతులు అందజేయనున్నారు. కథల పోటీలో విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి శ్రీ కడియాల మధుసూదన్ ద్వితీయ బహుమతి తుల శ్రీనివాస్ తృతీయ బహుమతి నామని సుజనా దేవి విజేతలుగా నిలిచారు. శ్రీమాన్ తుల్జారాం సింగ్ గురువుగారు కే. శ్రీరాములు స్మారకార్థం నిర్వహించిన కవితల పోటీలో శ్రీ చిగురాలపల్లి ప్రసాద్ ప్రథమ స్థానం దండు వెంకట రాములు ద్వితీయ స్థానం శ్రీమతి కొండాపురం లక్ష్మి తృతీయ స్థానాలలో నిలిచారు. వీరందరికీ 16-5-2025 ఈ రోజే రవీంద్ర భారతి వేదికగా బహుమతులు అందజేయనున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ మే 15, (ప్రజా కలం న్యూస్ ): తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం సోదరుడు రుద్రాక్ష అంజయ్య బి వెంకట్రావమ్మ దంపతుల కుమారుడు గోపీనాథ్ వివాహం అస్మతతో హనుమకొండలో ఇటీవల వైభవంగా జరిగింది,గురువారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య బిల్లుపాడు గ్రామాన్ని సందర్శించి నూతన వధూవరునీ గృహాన్ని సందర్శించి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వైవాహిక జీవితం అన్యోన్యంగానూ, ఆనందంగానూ కొనసాగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, ఆ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ యువజన నాయకులు పోట్రు ప్రవీణ్,బిల్లుపాడు మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం,ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణార్జునరావు,ఎం నరసింహారావు,ఎలమంచిలి కుటుంబరావు,నల్లగట్ల నాగేశ్వరావు,రాయల శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు,నవీన్, తదితరులు ఉన్నారు.



# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కొలన్ హనుమంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని బస్తి వాసులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 22,00,000 రూ మంజూరు చేయించారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, సమీర్ ఖాన్, ఐ మధ్, ఎం. డీ అజీమ్, ఎం.డీ ఇమ్రాన్, ఆసిఫ్ ఖాన్, శరీఫ్, జఫ్ఫార్, మహేందర్, ఎం.డి ఆసిఫ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

## - ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
## -ఎల్బీ.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





**మన్సురాబాద్, మే 15(ప్రజా కలం):**

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మన్సురాబాద్ డివిజన్ చిత్ర సీమ కాలనీలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 12వ వార్షికోత్సవాలు, శాంతి కళ్యాణ మహొూత్సవాల్లో వేరువేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో వార్షికోత్సవాలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకొని మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు జరిగిన కల్యాణ మహొూత్సవాలు గురువారం శ్రీ సీతారాముల కళ్యాణ మహొూత్సవంతో ప్రశాంతంగా ముగిసాయని తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం అన్నదాత రాగూరి ధనుంజయరెడ్డి శ్రీలత ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మందికి పైగా భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బారాస అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, ఈశ్వరమ్మ, శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పి. వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ టి. నాగేశ్వరరావు చిత్ర సీమ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ డి. వెంకటరమణ, వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాం భూపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, అశోక్ కుమార్, జె. జె. రెడ్డి, శ్రీనివాస్, వి. వెంకట్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సంతోష్ కుమార్, చంద్రశేఖర్, పి.ఎం.ఎస్. కుమార్, అంకయ్య కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ప్రపంచ రికార్డు పోస్టర్ ఆవిష్కరణ



హైద్రాబాద్ మే 15 (ప్రజాకలం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోపాల్ రెడ్డి నేతృత్వంలో జి.వి.ఆర్. కారాటే అకాడమీ ఆధ్వర్యంలో జరగనున్న ఆరో ప్రపంచ రికార్డు ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పదకొండవ సంవత్సరం సందర్భంగా నిర్వహించబడుతున్న విశిష్ట కార్యక్రమం. ప్రతి బేసి సంవత్సరంలో ప్రపంచ రికార్డు సృష్టించాలనే సంకల్పంతో జి. అమృత రెడ్డి, జి. ఘణ సంతోషిని రెడ్డి అనే ఇద్దరు సహొూదరీలు గత ఐదు ప్రపంచ రికార్డులను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ఏడాది వారు పదకొండు అధ్యాయా లు, 121 స్వీయ రక్షణ సాంకేతికతలను కేవలం పదకొండు నిమిషాల్లో ప్రదర్శిం చనున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా మొట్ట మొదటి సారిగా జరిగే విభిన్నమైన రికార్డు ప్రయత్నంగా నిలవనుంది. ఈ కార్యక్రమం మే 25 ఉదయం 10:30 గంటలకు, నారాయణగూడలోని జి. వి. ఆర్. కారాటే అకాడమీ ప్రాంగణంలో నిర్వహించబడుతుంది. ఈ వేడుకకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారతదేశ ప్రధాన సమన్వయకర్త బింగి నరేందర్ గౌడ్, లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ సమన్వయకర్త డాక్టర్ ఎం. విజయలక్ష్మి గౌరవ అతిథులుగా హాజరవుతారని నిర్వాహకులు గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జి. వి. ఆర్. కారాటే అకాడమీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించవచ్చు అని తెలిపారు.

### ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పని చేసే

# పాత్రికేయుల సమస్యలకే దిక్కులేదు

## - ఇక పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ప్రజా సమస్యలు ఏం పట్టించుకుంటారు?
## - పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ కోశాధికారి నాగుల రాజు




మే 15, ప్రజాకలం ప్రతినిధి.
( వరంగల్/ పర్వతగిరి)

పర్వతగిరి మండల ప్రజా సమస్యలపై నేను ప్రచురించిన వార్త కథనాన్ని వాట్సఅప్ గ్రూప్లో పోస్ట్ చేసి ఎస్సీ కులస్తుడు అనే ఉద్దేశంతో వాడు వీడు అంటు సంబోధిస్తూ నన్ను దూషించిన వారిపై చట్టపరమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోగలరని, ఏప్రిల్ 26వ తేది శనివారం రోజున పర్వతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ప్రవీణ్ పిర్యాదును అందించాను. నాటినుండి నేటి వరకు దాదాపు 20 రోజులు కవచ్చిన, ఫిర్యాదు చేసిన రిసిప్ట్ కూడా ఇవ్వకుండా కాలం గడుపుతున్నారు. ఫిర్యాదు చేసిన నేనే నాటి నుండి నేటి వరకు 15 సార్లు పోలీస్ స్టేషన్కు వెళ్లి సమస్య గురించి అడిగితే ఇప్పుడే వాళ్ళని పిలిపి స్తా రేపు పిలిపిస్తా అంటూ పట్టించుకోవడం లేదు. చరవాణి ద్వారా ఎస్సై, సీఐ కి వాట్సాప్ లో నన్ను తిట్టినటువంటి రికార్డులు నేను ప్రచురించిన వార్త కథనాన్ని పంపించాను, పలుమార్లు నేను నాతోటి పాత్రికేయులు చెరవాని ద్వారా కూడా సమస్య విషయమై ఎస్ ఐ, సి ఐ లకు గుర్తుచేసిన కూడా పట్టించుకోకుండా, సమస్యను పక్కదోవ పట్టిస్తూ వస్తున్నారు. ఇప్పటికైనా పర్వతగిరి పోలీస్ స్టేషన్ పై వరంగల్ సి పి దృష్టి సారించి ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించుకున్నటువంటి అధికారులను ప్రజా సమస్యల పై పని చేసే విదంగా చర్యలు చేపట్టాలని వేడుకున్నారు.

# అబ్బాగౌని భాస్కర్ గౌడ్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

శామీర్ పేట / మే 15 ( ప్రజా కలం ప్రతినిధి ) :

మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అబ్బగౌని భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామంలో లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భాస్కర్ గౌడ్ జన్మదినాన్ని ఆ పార్టీ నాయకులు గురువారం కేక్ కట్ చేసి జరుపుకున్నారు. భాస్కర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదినాలు మరిన్ని జరుపుకోవాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తుంకి మల్లేష్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ మల్లేష్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి తుంకి రమేష్, నాయకులు నర్సింగరావుగౌడ్, రమేష్, వెంకటేష్, స్వామి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.





# బోడుప్పల్ దళితుల భూ సమస్యపై సీఎం ను కలిసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

### పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

**మేడిపల్లి మే 15(ప్రజాకలం న్యూస్)**

బోడుప్పల్ లో ఉన్న దళితుల భూ సమస్య పరిష్కారించాలని కోరుతూ బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని గురువారం ఆయన నివాసంలో కలసి చర్చించారు. వెంటనే సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అజయ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ అభివృద్ధి చెందడంతో దళితులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ల్యాండ్ పుల్లింగ్ క్రింద ప్రభుత్వం లేఅవుట్ చేయగా కొన్ని ఇబ్బందులతో ఆగిపోవడం జరిగింది. దళితుల జీవితాలను దృష్టిలో పెట్టుకుని పరిష్కరించేందుకు సీఎంను కలిసామని త్వరలోనే భూ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. దీనితో పాటు బోడుప్పల్ నగరాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరినట్లు చెప్పారు.

# సమ్మర్ క్యాంప్ లతో విద్యార్థులకు కొత్త నైపుణ్యాలు

**తుర్కపల్లి, మే 15(ప్రజాకలం ప్రతినిధి)**

విద్యార్థులకు కొత్త నైపుణ్యాల పెంపు కోసం సమ్మర్ క్యాంప్ లు ఉపయోగపడతాయని ఎంఈఓ మాలతి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం మాదాపురం, తుర్కపల్లి, వీరారెడ్డిపల్లి, దత్తాయపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 రోజులపాటు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిబిరాల్లో యోగా, ధ్యానం, చెస్, క్యారం, మోటివేషన్, ఉపన్యాసాలు, నీతి కథలు, చిత్రలేఖనం, బొమ్మల తయారీ విధానం మొదలగు వాటికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుండి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు విద్యార్థులకు స్నాక్స్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, బండారి సత్యం, స్వరూపారాణి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు




# ఎంపీ వద్దిరాజు చేయూత

**హైదరాబాద్, మే 15 (ప్రజాకలం ప్రతినిధి):**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన విశాల హృదయాన్ని,దయాగుణాన్ని, దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. బతుకుదెరువు కోసం పొట్ట చేతబట్టుకుని ఉన్న ఊరు వదిలి గల్ఫ్ బాట పట్టిన నల్లగొండ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి అక్కడ అకాల మృత్యువుకు లోనయ్యారు. అతని మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చే స్థోమత లేక కుటుంబ సభ్యులు ఎంపీ రవిచంద్రను సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మరిన్ని వివరాల్లోకి వెళితే... నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన శ్రీరాములు బతుకుదెరువు కోసం సౌదీ అరేబియా వెళ్లారు.



ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన రియాద్ లోని ఒక ఆస్పత్రిలో చేరి వైద్య సేవలు పొందుతూనే తుది శ్వాస విడిచారు. విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో శ్రీరాములు మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పించడం ఎలాగో,ఎవరిని కలవాలో,అందుకు ఎంత ఖర్చవుతుందో తెలియక, ఆర్థిక స్థోమత లేక దిక్కుతోచని పరిస్థితుల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకుల సాయంతో ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సంప్రదించడం జరిగింది. ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి వారిని ఓదార్చి మనోధైర్యాన్నిస్తూ, అందుకు అవసరమైన అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ తగు ఏర్పాట్లు చేశారు. ఇందుకు గాను ఖర్చైన సుమారు 3 లక్షలు రూపాయలను ఎంపీ రవిచంద్ర భరించారు. దీంతో మృతదేహం విమానంలో హైదరాబాద్ ,ఆ తర్వాత బుధవారం రాత్రి స్వస్థలం వెలిమినేడు చేరింది. శ్రీరాములు కుటుంబ, సభ్యులు, బంధుమిత్రులు,స్థానికులు ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

### ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్ని అయినా

# ఈ ప్రభుత్వం నెరవేర్చిందా?

## మహేశ్వరంలో కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, మే 15, (ప్రజా కలం)**

ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్ని అయినా ఈ ప్రభుత్వం నెరవేర్చిందా? అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. మహేశ్వరం లోని అర్హులైన 180 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ




మంత్రి సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఈ పథకాలు ఎంతో మంది కుటుంబాలకు దీవెనలుగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. అయితే ఈ సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆమె వ్యాఖ్యలు ఇలా కొనసాగాయి ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కదాన్ని అయినా ఈ ప్రభుత్వం నెరవేర్చిందా? ఎన్నికల సమయంలో మహిళల ఆర్థికాభివృద్ధి, బంగారం, నగదు సహాయం వంటి అనేక గ్యారంటీలు ఇచ్చారు. కానీ ఇప్పటివరకు అమలు జరిగినదేదీ లేదు. లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు 180 తులాల బంగారాన్ని ఈరోజు చెక్కులు అందుకున్న వారికి ఈ ప్రభుత్వం బాకీ ఉందని ప్రజల హక్కుల కోసం మేము పోరాడుతూనే ఉంటాం," అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల తహసిల్దార్ సైదులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ను విడుదల చేసిన కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వప్న సిఐటియు జిల్లా నాయకులు ఎల్లేష్

**శంషాబాద్, మే 15, (ప్రజా కలం)**

మధ్యాహ్న భోజన కార్మికులు 28 జరిగే అసెంబ్లీ సందర్భంగా వాల్ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వప్న జిల్లా అధ్యక్షురాలు అలివేలు సిఐటియు జిల్లా నాయకులు ఎల్లేష్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైనటువంటి చట్టాలను తెచ్చింది ఇలాంటి చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మె చేయబోతున్నారు 44 చట్టాలుగా ఉన్న వాటిని 4 కోడ్ లుగా చేశారు ఈ నాలుగు కోడులను రద్దు చేయాలని వారు అన్నారు అదే రకంగా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రభుత్వం లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని డిమాండ్ చేశారు కార్మికులకు పెండింగ్ బిల్లులు సరైన సమయంలో అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు అప్పులు చేయకుండా ప్రభుత్వమే వంట సరుకులను ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు ప్రతి మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ ఎస్ ఐ పి ఎఫ్ ప్రమాద బీమా తదితర సౌకర్యాలను కల్పించాలని అన్నారులేదంటే మధ్యాహ్నం భోజన కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా పోరాటాలు తప్పని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షులు డబి కార్ గణేష్ ఆ సంఘం నాయకులు సుధాకర్ వసంత నీలమ్మ వెంకటమ్మ మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com